జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం








రంగారెడ్డి | బుధవారం 7 మే 2025 | సంపుటి : 15 | సంచిక : 238 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## అందుకే కశ్మీరీ ట్రిప్‌ను ప్రధాని మోదీ రద్దు చేసుకున్నారు

- ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉందని ఇంటెలిజెన్స్ సమాచారం ఇచ్చినా, పెహల్గామ్‌లో ఎందుకు అదనపు భద్రతను పెంచలేదు
- దాడులు చేసే అవకాశం ఉన్నట్లు ఇంటెలిజెన్స్ శాఖ నివేదిక ఇవ్వడం వల్లే ప్రధాని మోదీ తన పర్యటన రద్దు
- పెహల్గామ్ దాడి ఘటనలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు
- కాంగ్రెస పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే

### పోలవరం ప్రాజెక్టు పూర్తితో నదుల
# అనుసంధానంకు శ్రీకారం



- పెండింగ్ డిజైన్స్‌కి వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరిన మంత్రి నిమ్మల
- విదేశీ నిపుణుల బృందాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు

**అమరావతి**

రాష్ట్ర అభివృద్ధికి, పోలవరం ప్రాజెక్ట్ పూర్తికి అవినాభావ సంబంధం ఉందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విదేశీ నిపుణుల బృందానికి చెప్పారు. అలాగే జాతీయస్థాయిలో నదుల అనుసంధానానికి పోలవరం ప్రాజెక్టు పూర్తికి విడదీయలేని పరస్పర ఆధార ప్రాజెక్టులుగా మంత్రి అభివర్ణించారు. అందువల్లనే ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా పోలవరం పై ప్రత్యేక దృష్టి నిలిపారని మంత్రి వివరించారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తికి సాంకేతిక సలహాలు ఇవ్వడానికి వచ్చిన విదేశీ నిపుణుల బృందాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం కలిశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాల్సిన ఆవశ్యకతను, అవసరాన్ని నిపుణుల బృందానికి తెలియజెప్పారు. ముందు నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం 2027

- మిగతా3లో

### కొత్తగా 16 ఆలయాల్లో
# నిత్యాన్నదాన పథకం

- దేవాదాయ శాఖలో 137 ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్
- మరో 200 వైదిక సిబ్బంది కొలువుల నియామకాలకు కూడా..
- దేవాదాయ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి**

దేవాదాయ శాఖలో ఎప్పటి నుంచో ఖాళీగా ఉన్న డిప్యూటీ కమిషనర్, గ్రేడ్ 1, 3 ఈవోతో సహా భారీగా పోస్టుల భర్తీకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. మొత్తం 5 విభాగాల్లో 137 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విధానంలో భర్తీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ 6, అసిస్టెంట్ కమిషనర్ 5, గ్రేడ్-1 ఈవో 6, గ్రేడ్-3 ఈవో 104, 16 జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. ఈ నియామక ప్రక్రియ త్వరగా పూర్తిచేసి ఆలయాలు సమర్థవంతంగా నిర్వహించేలా చూడాలన్నారు. అలాగే 200 వరకు ఉన్న వైదిక సిబ్బంది ఖాళీలను కూడా అర్హులైన వారితో భర్తీ చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. మంగళవారం సచివాలయంలో దేవాదాయ శాఖపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు. రాష్ట్రంలోని

- మిగతా3లో



### నేడు కేంద్ర కేబినేట్
## కీలక సమావేశం

- ఆ సమావేశంలో సరిహద్దుల్లో భద్రతా పరిస్థితులతో పాటు పలు విషయాలపై చర్చించనున్నారు
- ఇప్పటికే జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో ప్రధాని మోదీ 48 గంటల్లోనే రెండుసార్లు భేటీ అయిన విషయం తెలిసిందే.
- ఈ కేబినేట్ మీటింగ్‌పై అందరిలో ఆసక్తి

# యుద్ధానికి సిద్ధమా?

- భారత్, పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావరణం
- ఈ రెండు దేశాల మధ్య యుద్ధం తప్పదనే వార్తలు వైరల్
- యుద్ధం చేయాలంటే భారీగా నిధులు కలిగి ఉండాలి
- అది కూడా బిలియన్లు, ట్రిలియన్లలో నగదు ఉండాలి
- ఈ యుద్ధం తర్వాత ఏ దేశమైనా మళ్లీ తిరిగి కోలుకోవాలంటే చాలా ఏళ్లు పడుతుంది.

2



### అవకతవకలకు పాల్పడితే కాంట్రాక్టర్లపై
# కఠిన చర్యలు

- ఇప్పటికే అనేక ఫిర్యాదులు నా దృష్టికి వచ్చాయి
- ఈ-శ్రమ్ పోర్టల్ లో కార్మికులను నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి
- ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్లో ప్రమాదాలను నివారించే విధంగా చర్యలు
- అర్హతలు ఉండి కంప్యూటర్ ద్వారా కేటాయింపులు చేసి చెప్పే విధంగా ప్రతి ఏజెన్సీ ఉండాలి
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్




**అమరావతి**

మ్యాన్ పవర్ ఏజెన్సీలు అవకతవకలను ఇక ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించేది లేదని ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. అమరావతిలో కార్మిక అండ్ ఫ్యాక్టరీల శాఖల అధికారులతో సమావేశమైన మంత్రి మ్యాన్ పవర్ ఏజెన్సీల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీల కింద పనిచేస్తున్న సిబ్బందికి కనీసం వేతనాలు కూడా చెల్లించకుండా ఇబ్బందులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. కొంతమంది కాంట్రాక్టర్లు మ్యాన్ పవర్ కింద పని చేస్తున్న కార్మికులకు పీఎఫ్ లు కూడా కట్టడం లేదని మంత్రి ఆరోపించారు. ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్లో ప్రమాదాలను నివారించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని దీనిలో భాగంగానే థర్డ్ పార్టీ ఆడిట్లో ఏజెన్సీలకు అనుభవం ఉండి, అర్హతలు ఉండి కంప్యూటర్ ద్వారా కేటాయింపులు చేసి చెప్పే విధంగా ప్రతి ఏజెన్సీ ఉండాలని అధికారులను ఆదేశించారు. ముందుగా లేబర్ డిపార్ట్మెంట్ వెబ్ సైట్ తో పాటు ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్ వెబ్ సైట్ ను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 86 లక్షల మంది కార్మికులు వివిధ రంగాలలో పనిచేస్తున్నారని వారి అభివృద్ధికి కూటమి కట్టుబడి ఉందని చెప్పారు. కష్టజీవులుగా

- మిగతా3లో

## రోడ్డు ప్రమాద బాధితులకు కేంద్రం కొత్త పథకం



- రూ.1.5 లక్షల వరకూ ఉచిత వైద్యం
- దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకాన్ని ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ
- బాధితుడు ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు ఏదైనా గుర్తింపు పొందిన ఆసుపత్రిలో గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స పొందవచ్చు.
- ఈ పథకానికి 'క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీం-2025' గా కేంద్ర ప్రభుత్వం నామకరణం

### మే 7 నుంచి కొత్త రేషన్‌కార్డులకు
# దరఖాస్తుల స్వీకరణ



- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- కొత్త కార్డులు జారీ, రేషన్‌కార్డు స్ప్లిట్, కొత్త సభ్యుల చేరిక, చిరునామా మార్పులు చేసేందుకు అవకాశం
- క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్‌కార్డును జారీ చేస్తాం
- క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే గడిచిన ఆరు నెలలుగా తీసుకున్న రేషన్ వివరాలు కనిపిస్తాయి



## పాత బంకర్లను పునరుద్ధరిస్తున్న ఇండియన్ ఆర్మీ

- పాక్ ఉగ్రవాదులను వెంటాడి వేటాడుతామంటూ భారత్ భీషణ ప్రతిజ్ఞ చేయడంతో యుద్ధ మేఘాలు
- అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి దశాబ్దాల నాటి పాత బంకర్లను పునరుద్ధరించే పనులను ఇండియన్ ఆర్మీ చేపట్టింది
- కంచుకోట లాంటి ఈ బంకర్లను 1965, 1971 యుద్ధ సమయాల్లో ఆర్మీ వినియోగంలోకి తెచ్చింది.

# యుద్ధానికి సిద్ధమా?

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ఈ రెండు దేశాల మధ్య యుద్ధం తప్పదనే వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ దేశాల మధ్య యుద్ధం ప్రారంభమైతే గెలుపు ఓటములు అనేవి తర్వాత సంగతి.. ముందుగా యుద్ధం చేయాలంటే భారీగా నిధులు కలిగి ఉండాలి. అది కూడా బిలియన్లు, ట్రిలియన్లలో నగదు ఉండాలి. మరి భారత్, పాకిస్థాన్ దేశాలకు అంత భారీగా నిధులు ఉన్నాయా? అదీకాక యుద్ధాల వల్ల భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సైతం సంభవిస్తుంది. అలాగే భారీగా ఆయుధ సంపత్తి సైతం కలిగి ఉండి తీరాలన్నది సుస్పష్టం. అంతేకాదు.. ఈ యుద్ధం తర్వాత ఏ దేశమైనా మళ్లీ తిరిగి కోలుకోవాలంటే చాలా ఏళు పడుతుంది. అది కూడా అంత ఆషామాషీ వ్యవహారం కాదన్న సంగతి అందరికీ తెలిసిందే.



### యుద్ధం ప్రారంభమే కాకూడదు..

ఇక యుద్ధం అనేది ప్రారంభమే కాకూడదు. ఓ వేళ ప్రారంభమైతే.. దానిని ఆపే శక్తి ఆ యుద్ధాన్ని ప్రారంభించిన ఆ దేశాల చేతుల్లో ఉండదన్న విషయం కూడా విధితమే. అందుకు గత చరిత్రలోనే కాదు.. ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ల మధ్య జరుగుతోన్న యుద్ధాన్ని పరిశీలిస్తే పరిస్థితులు ఇట్టే బోధపడతాయి. దాదాపు 1990లో ఓ సంస్థ సర్వే ప్రకారం పాకిస్థాన్ తో సుమారు 1000 గంటలపాటు భారత్ యుద్ధం చేస్తే.. అందుకు రూ. 27 వేల కోట్ల ఖర్చవుతుందని ఓ అంచనా. దాదాపు 4 దశాబ్దాల క్రితం జరిగిన తర్వాత ఈ సర్వేను పరిశీలిస్తే.. ప్రస్తుతం ఇదే సమయంలో పాక్ తో యుద్ధానికి దిగితే భారత్ కు అయ్యే ఖర్చు విలువ దాదాపు కొన్ని వందల రెట్లు పెరిగే అవకాశముంది. నాడు యుద్ధ ఖర్చు వేల కోట్లలో ఉంటే.. నేడు అది లక్షల కోట్లలోకి ఎగబాకిందన్నది సుస్పష్టం. అలాగే పాకిస్థాన్ కు సైతం దాదాపుగా ఇదే రీతిలో ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కానుంది.

### ఆ రంగానికే భారీగా నిధులు..

అలాగే ప్రతి ఏటా బడ్జెట్ కేటాయింపుల్లో రక్షణ రంగానికి భారీగా కేంద్రం నిధులు కేటాయిస్తుందన్న సంగతి అందరికీ తెలిసిందే. గతేడాది అంటే.. 2024-25 మధ్య రక్షణ రంగానికి రూ. 6.21 లక్షల కోట్లు కేటాయించింది. ఒకవేళ యుద్ధం జరిగితే మాత్రం ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుదన్నది ఎవరు కాదనలేని సత్యం. ఇక భారత్ లో విదేశీ మారక నిల్వలు సైతం రూ.681.15 బిలియన్ డాలర్లు ఉన్నాయి. ఇవి కూడా యుద్ధ అగ్ని గుండంలో సమిధి కాక తప్పదనే వాదన కూడా వినిపిస్తోంది.

### ఒక వేళ యుద్ధం జరిగితే మాత్రం..

ఈ యుద్ధం కారణంగా రెండు దేశాల్లోని దాదాపు అన్ని రంగాలపై పన్నులు విధించే అవకాశముంది. ఇది సామాన్యుడిపై సైతం భారం పడే అవకాశముంది. ఇది ప్రపంచ మార్కెట్ లో భారత్ తయారు చేసే ఉత్పత్తులపై పడే అవకాశం ఉంది. ఇప్పటికే భారత్ లో జీఎస్టీ పేరిట ప్రతి దానిపై పన్ను పోటు తప్పడం లేదు. ఇక యుద్ధం జరిగితే మాత్రం పన్ను పోటు అలా ఇలా కాదు.. ఓ రేంజ్ లో ఉంటేందనే వాదన ఉంది. అలాగే సబ్సిడీ మీద ప్రభుత్వం పలు పథకాలను అందిస్తోంది. వీటికి సైతం దాదాపుగా కోత పడే అవకాశముంది. అలాగే రుణాల కోసం అంతర్జాతీయ ద్రవ్య నిధుతోపాటు ప్రపంచ బ్యాంకుల ముందు ఈ దేశాలు మోకరిల్లే పరిస్థితి ఏర్పడుతోంది.

### వార్ ట్యాక్స్ అంటే..

యుద్ధం అంటేనే విపత్కర పరిస్థితుల్లో చోటు చేసుకుంటుంది. సాధారణ సమయంలో ప్రజలపై పన్నులను ప్రభుత్వం విధిస్తోంది. కానీ యుద్ధం జరిగితే మరిన్ని నిధులు ప్రభుత్వానికి అత్యవసరమవుతాయి. అలాంటి వేళ.. వార్ ట్యాక్స్‌ను ప్రభుత్వం విధిస్తుంది. అది కూడా ఎందుకంటే.. ఇంకా సోదాహరణగా చెప్పాలంటే.. సైనికులు కోసం.. యుద్ధ సామాగ్రి కోసం, వారికి ఆహారం అందించడం కోసం, సైనికులను తరలించేందుకు తదితర అంశాలు చాలా ఖర్చుతో కూడిన వ్యవహారం. అందుకు భారీగా నిధులు అవసరమవుతాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వార్ ట్యాక్స్ విధించే అవకాశముంది.

### ఇప్పటికే పరిస్థితి దారుణం..

ఇప్పటికే భారత్, పాకిస్థాన్ ల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇరుదేశాలూ పలు ఆంక్షలు విధించుకున్నాయి. అందులో భాగంగా ఇరు దేశాలు తమ గగనతలంలో ప్రత్యర్థి దేశాల విమాన రాకపోకలపై నిషేధం విధించుకున్నాయి. ఈ కారణంగా భారత్ నుంచి యూరప్, బ్రిటన్, ఉత్తర అమెరికా దేశాలకు వెళ్లే విమానాలు.. పాక్ గగన తలం నుంచి కాకుండా.. మరో మార్గం ద్వారా పయనిస్తున్నాయి. ఈ విధంగా నిషేధం విధించిన కొద్ది రోజులకే ఇరు దేశాల విమానయాన సంస్థలకు బిలియన్ల డాలర్ల మేర నష్టం వాటిల్లిన సంగతి అందరికీ తెలిసిందే. ఆయా విమానాల దూరాభారం పెరగడం, అధిక సమయం ప్రయాణించడంతో పాటు విమానయాన సంస్థలకు అదనపు సిబ్బందిని ఉద్యోగాల్లోకి తీసుకోవాల్సి ఉంది. తద్వారా ఏడాదికి రూ. 6 వందల మిలియన్ల మేర ఖర్చవుతోందని అంచనా వేస్తున్నారు.

### ఒక్కటి కాదు.. అన్ని రంగాలకు దెబ్బే..

మరోవైపు గతంలో పాక్ తో చేసుకున్న సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. ఈ సింధు జలాలతోపాటు దాని ఉపనదుల నీటిని సైతం పాక్ లో పంటల సాగుకు వినియోగిస్తారు. ఈ నీరు ఆ దేశానికి వెళ్లక పోవడంతో.. ఆ దేశంలో పంట భూములు ఏడారిగా మారే అవకాశముంది. యుద్ధం జరిగితే.. అది కాశ్మీర్ పర్యటకంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కాశ్మీర్ పర్యాటకంపై వేలాది కుటుంబాలు జీవనోపాధిని పొందుతున్నాయి. అవి సైతం కోల్పోయే పరిస్థితి ఏర్పడనుంది. దీంతో రాష్ట్రంలో ఆదాయం భారీగా తగ్గనుంది. ఏదీ ఏమైనా యుద్ధం జరిగితే మాత్రం.. ఆ ప్రభావం ప్రజలపై పన్నుల రూపంలో నడ్డి విరచనున్నాయన్నది ఎవరి కాదనలేని సత్యం. ఎందుకంటే.. యద్దంలో గెలిచినా.. ఓడినా ఆ ప్రభావం ఆ దేశ ప్రజలపై ఏదో రూపంలో ప్రభావం చూపనున్నదన్నది సుస్పష్టం.

# నేడు కేంద్ర కేబినేట్ కీలక సమావేశం

ఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్‌ల మధ్య పరిస్థితులు భగ్గుమంటున్నాయి. ప్రతిదాడి కోసం భారత్ పక్కాగా ప్రణాళికలు రెడీ చేస్తుంది. ఈ తరుణంలో మే 7న ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ సమావేశం జరగనుంది. ఆ సమావేశంలో సరిహద్దుల్లో భద్రతా పరిస్థితులతో పాటు పలు విషయాలపై చర్చించనున్నారు. ఇప్పటికే జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో ప్రధాని మోదీ 48 గంటల్లోనే రెండుసార్లు భేటీ అయిన విషయం తెలిసిందే. అనంతరం జరగనున్న ఈ కేబినేట్ మీటింగ్‌పై అందరిలో ఆసక్తిని కలిగిస్తుంది. ఉగ్రదాడి జరిగిన సమయం నుంచి దేశంలో పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. పాక్ విషయంలో భారత్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ప్రపంచదేశాలు అన్నీ ఆసక్తిగా గమనిస్తున్నాయి. దేశ భద్రతపై ప్రధాని మోదీ గత కొన్ని రోజులుగా వరుస భేటీలు నిర్వహిస్తుండటంతో పాక్‌లో అలజడి రేగుతుంది. ఇలాంటి సమయంలో మరోసారి కేబినేట్ సమావేశం జరగనుంది. దాయాది దేశానికి ఎలా బుద్ధి చెప్పాలి వంటి అంశాల గురించి చర్చించనున్నారు. భారత్‌పై పాక్ వైమానిక దాడులకు దిగితే ఎలా వ్యవహరించాలి..? ప్రజలు ఆందోళనకు గురికాకుండా ఎలాంటి సూచనలు చేయాలి..? దేశంలో అత్యవసరమైన కీలకమైన కర్మాగారాలు ఎక్కడ ఉన్నాయి..? ఏదైనా ప్రమాధం జరిగితే హుటాహుటిన ప్రజల్ని తరలించే మార్గాలు ఏంటి..? వంటి అంశాలు చర్చకు రానున్నాయి. ప్రధాని మోదీ ఇప్పటికే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అజిత్ ధోవల్‌తో పాటు హెూంమంత్రి అమిత్‌షాలతో వరుసగా సమావేశాలు నిర్వహించారు. ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ నేతృత్వంలో భద్రతా వ్యవహారాల కేబినేట్ కమిటీ (సీసీఎస్) పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. దీనిలో భాగంగా సింధూజలాల ఒప్పందంపై ఆంక్షలు. దౌత్య సంబంధాల తగ్గింపు, అటారీ సరిహద్దు మూసివేత, పాక్ జాతీయుల వీసా రద్దు, గగనతలాన్ని మూసివేయడం వంటి నిర్ణయాలను భారత్ తీసుకుంది.



# పాత బంకర్లను పునురుద్ధరిస్తున్న ఇండియన్ ఆర్మీ

**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. పాక్ ఉగ్రవాదులను వెంటాడి వేటాడుతామంటూ భారత్ భీషణ ప్రతిజ్ఞ చేయడంతో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఢిల్లీ ముంబై సహా దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్‌కు భారత్ సిద్ధమవుతుండగా, ఇదే సమయంలో అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి దశాబ్దాల నాటి పాత బంకర్లను పునరుద్ధరించే పనులను ఇండియన్ ఆర్మీ చేపట్టింది. కంచుకోట లాంటి ఈ బంకర్లను 1965, 1971 యుద్ధ సమయాల్లో ఆర్మీ వినియోగంలోకి తెచ్చింది. ఇప్పుడు మరోసారి వాటిని పునరుద్ధరిస్తూ ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతోంది.

### బంకర్లలో షెల్టర్


జమ్మూకశ్మీర్‌లోని సరిహద్దుల వద్ద బలగాలు మరింత అప్రమత్తత పాటిస్తున్నాయి. అత్యవసర పరిస్థితి అంటూ వస్తే సరిహద్దులకు సమీపంలోనే జనవాసాలను ఖాళీ చేయించి వారిని కొత్తగా నిర్మించిన అండర్‌గ్రౌండ్ బంకర్లకు తరలించనున్నారు. సున్నిత ప్రాంతాలైన ఉరి నుంచి నౌషెరా సెక్టార్ వరకూ ప్రజలను ఆ బంకర్లకు తరలిస్తారు. ఎల్‌ఐసీ, అంతర్జాతీయ సరహద్దులకు సమీపంలోని ఈ బంకర్లలో నీటి సరఫరా, కనీస అవసరాలను అందుబాటులో ఉంచనున్నారు. యుద్ధం అంటూ మొదలైతే ఆ ప్రభావం మొదటగా ఎల్‌ఓసీ వెంబడి ప్రజలపై పడే అవకాశం ఉండటంతో ముందస్తు భద్రతా చర్యలను ఆర్మీ చేపడుతోంది.



### ఎయిర్ రైడ్ సైరన్ టెస్ట్

కాగా, శ్రీనగర్‌లో దాల్‌లేక్ సమీపంలో ఎయిర్ రైడ్ సైరెన్ మాక్ డ్రిల్స్‌ను మంగళవారంనాడు నిర్వహించారు. హైఅలర్ట్ పరిస్థితుల్లో స్థానిక అధికారులు, భద్రతా అధికారులను అప్రమత్తం చేయడానికి లౌడ్ సైరన్ డ్రిల్స్ జరిపారు. జమ్మూకశ్మీర్‌లోని పూంచ్, రాజౌరి జిల్లాలో భద్రతను మరింత ఎక్కువ చేశారు. కీలకమైన మార్గాల్లో వాహనాల తనిఖీలను మరింత కట్టుదిట్టం చేశారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు కేంద్రం కొత్త పథకం



రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి, వారి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న కొత్త పథకం ఉపశమనం కలిగించనుంది. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకాన్ని ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ఈ పథకం కింద బాధితుడు ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు ఏదైనా గుర్తింపు పొందిన ఆసుపత్రిలో గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స పొందవచ్చు. ఈ పథకం ఎప్పటి నుంచి మే 5, 2025 సోమవారం నుంచే అమల్లోకి వచ్చినట్టు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ పథకానికి 'క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీం-2025' గా కేంద్ర ప్రభుత్వం నామకరణం చేసింది. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, ఎవరైనా మోటారు వాహనం వల్ల రోడ్డు ప్రమాదానికి గురైతే, ఈ పథకం కింద దేశంలోని ఏ ప్రాంతంలోనైనా వారికి ఉచిత చికిత్స లభిస్తుంది . ప్రమాద బాధితుడు ప్రభుత్వ లేదా నియమిత ఆసుపత్రులలో ఉచితంగా చికిత్స పొందవచ్చు. డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ పథకం కింద, బాధితుడికి ప్రమాదం జరిగిన తేదీ నుంచి తదుపరి ఏడు రోజుల వరకూ గరిష్ఠంగా రూ. 1,50,000 వరకు ఉచిత చికిత్స అందుతుంది. ప్రభుత్వం "నియమించిన" ఆసుపత్రులలో మాత్రమే ఈ సౌకర్యం పూర్తిగా వర్తిస్తుంది. ఒక నివేదిక ప్రకారం, ఈ పథకాన్ని అమలు చేయడానికి జాతీయ ఆరోగ్య అథారిటీ రాష్ట్ర పోలీసులు, ఆసుపత్రులు, రాష్ట్ర ఆరోగ్య సంస్థతో కలిసి పనిచేస్తుంది. భారతదేశంలో ప్రతి సంవత్సరం దాదాపు 5 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు. దాదాపు 4 లక్షల మంది తీవ్రంగా గాయపడుతున్నారు. అధికారిక గణాంకాల ప్రకారం, రోడ్డు ప్రమాదాల వల్ల ఎక్కువగా నష్టపోతోంది ద్విచక్ర వాహనదారులు, పాదచారులే.

## అందుకే కశ్మీరీ ట్రిప్‌ను ప్రధాని మోదీ రద్దు చేసుకున్నారు



**రాంచీ:** కశ్మీర్‌లో ఉగ్రవాదులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు ఇంటెలిజెన్స్ శాఖ నివేదిక ఇవ్వడం వల్లే ప్రధాని మోదీ తన పర్యటనను రద్దు చేసుకున్నట్లు కాంగ్రెస పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే తెలిపారు. రాంచీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పెహల్గామ్ దాడి ఘటనలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, దానికి ప్రభుత్వానిది బాధ్యత కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇంటెలిజెన్స్ వైఫలం జరిగినట్లు ప్రభుత్వం అంగీకరిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ బాధ్యత తీసుకోలేమా అని ఆయన అడిగారు. ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉందని ఇంటెలిజెన్స్ సమాచారం ఇచ్చినా, పెహల్గామ్‌లో కేంద్ర ప్రభుత్వం ఎందుకు అదనపు భద్రతను పెంచలేదని ఖర్గే ప్రశ్నించారు. కానీ పెహల్గామ్ ఘటన నేపథ్యంలో ప్రభుత్వానికి అండగా కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందన్నారు. పార్టీ కన్నా ముందు దేశం నిలుస్తుందన్నారు. రాజకీయ విభజనల కన్నా.. జాతి ఐక్యత కీలకమని అంగీకరించారు.

## సీఎం మమతా బెనర్జీ వేప మొద్దుల్ని దొంగలించారా?

**కోల్‌కతా:** ఆలయంలో విగ్రహం కోసం ఒడిశా నుంచి సీఎం మమతా బెనర్జీ వేప మొద్దుల్ని దొంగలించారా? అంటే అవుననే అంటున్నారు ఒడిశా బీజేపీ నేతలు పశ్చిమ బెంగాల్ దిఘూలో జగన్నాథుడి పాలరాతి విగ్రహం ప్రతిష్ఠాపన జరిగింది. ఈ ఆలయంలో విగ్రహం కోసం ఒడిశా నుంచి మమతా వేప మొద్దులు దొంగిలించదని ఒడిశా బీజేపీ నేతలు మమతా బెనర్జీపై ఆరోపణలు చేశారు. అయితే, ఆ ఆరోపణల్ని దీదీ ఖండించారు. బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నా ఇంట్లోనే నాలుగు వేప చెట్లు ఉన్నాయి. దొంగిలించాల్సిన పనిలేదని వ్యాఖ్యానించారు. బెంగాల్‌లో జగన్నాథ స్వామిని పూజించడం నేరమా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ, ఒడిశా బీజేపీ పాలనలో పశ్చిమ బెంగాల్ వలసకూలీలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు.



## వరల్డ్ బెస్ట్ ఇండియన్ మద్యం బ్రాండ్.. ఫుల్లు రూ. 2వేలే!

భారతీయులు స్వభావ సిద్ధంగా బలమైన, గాఢమైన రుచులను రంగులను ఇష్టపడతారు అందుకేనేమో మన దేశంలో మద్యం వినియోగంలో విస్కీ, బ్రాండీ, రమ్, బీర్ లకే ఎక్కువ డిమాండ్. అయితే విస్కీ, బ్రాందీ, రమ్‌లకు బ్రిటిష్ పాలన నాటి నుంచే ఆదరణ బాగా ఉంది. ముఖ్యంగా విస్కీ,ఎప్పటి నుంచో మద్యం ప్రియులకు ప్రధాన ఎంపికగా నిలిచింది. రమ్ బ్రాందీ విస్కీలు అందరికీ అందుబాటు ధరలలో సులభంగా లభించే మద్యం రకాలుగా మారాయి. వోడ్కా కూడా ఇటీవలి కాలంలో పుంజుకుంటుండగా. వీటన్నింటి తర్వాత స్థానం వైన్‌కు దక్కింది. అయితే మన దేశంలోని మద్యపాన ప్రియుల్లో అనేకమంది దాదాపుగా మర్చిపోయిన ఒక మద్యం వెరైటీ ఒకటి ఉంది అది జిన్. లైట్ కలర్‌లో, సున్నితమైన రుచులతో ఉండటంతో, భారతీయ అభి'రుచుల'ను అది అంతగా సంతృప్తి పరచలేకపోయింది. అంతేకాకుండా జిన్ గురించి ప్రచారం కూడా తక్కువే. అందుకే చాలా మందిలో జిన్ ను ఎలా తాగాలో, ఏ కాక్‌టెయిల్స్‌లో ఉపయోగించాలో అవగాహన లేకపోయింది. దాంతో పెద్దగా ఎవరూ పట్టించుకోని రకంగా జిన్ మిగిలిపోయింది. అయితే ఇప్పుడిప్పుడే విస్తరిస్తున్న గ్లోబల్ కాక్‌టెయిల్ కల్చర్ జిన్ వినియోగానికి ఊపునిస్తోంది. తరచుగా కాక్‌టెయిల్స్‌లో కలుపుకుని జిన్‌ను సేవించడం ఓ ప్రత్యేకమైన వెస్ట్రన్ డ్రింకింగ్ కల్చర్. ఇలాంటి శైలి ఇప్పుడ మను నగరాల్లో మాత్రమే క్రమంగా అభివృద్ధి చెందుతోంది. గ్రేటర్ దాన్, హాపుసా వంటి భారతీయ క్రాఫ్ట్ జిన్‌ల ఆవిర్భావంతో, నగరాల్లో యువత, ప్రయోగాలకు వెరవని ఆల్కహాల్ ప్రియుల వల్ల జిన్ కు ఆదరణ పెరుగుతోంది.

# కొత్తగా 16 ఆలయాల్లో నిత్యాన్నదాన పథకం




-మొదటిపేజీ తరువాయి

23 ప్రధాన ఆలయాలు ఉండగా... వీటిలో శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాణిపాకం, బెజవాడ దుర్గమ్మ, అన్నవరం, ద్వారకా తిరుమల, సింహాచలం ఇలా 7 ఆలయాల్లో మాత్రమే నిత్యాన్నదానం జరుగుతోంది. అయితే ముఖ్యమంత్రి... మిగిలిన 16 ఆలయాల్లో కూడా భక్తులకు అన్నదాన పథకం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. 'అన్నప్రసాదం' రుచి, నాణ్యత, పరిశుభ్రత ఉండేలా భక్తులకు పవిత్ర భావన కలిగేలా అందించాలి. ఇందుకోసం వాలంటరీగా వచ్చేవారి సేవలను వినియోగించుకోవాలి. అన్నప్రసాద కార్యక్రమానికి ఆదాయం సరిపోని దేవాలయాలకు 7 ప్రధాన ఆలయాల నుంచి నిధులు సమకూర్చేలా చూడాలి. తిరుమల వెంగమాంబ అన్నప్రసాదం తరహాలో ప్రమాణాలు పాటించాలి. దేశంలో ఎక్కడా లేనట్టుగా రాష్ట్రంలో అన్నప్రసాద వితరణ జరగాలి. అలాగే ప్రసాదాల నాణ్యతపైనా దృష్టి పెట్టాలి. ఆయా ఆలయాల ప్రసాదాల విశిష్టత కొనసాగేలా చూడాలి. నాణ్యతా పరీక్షలను ఎప్పటికప్పుడు నిర్వహించాలి.' అని సీఎం అన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్న ముఖ్యమంత్రి, మొదటి దశలో 23 ఆలయాలకు సంబంధించి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులకు సూచించారు. మాస్టర్ ప్లాన్ ఆగమ శాస్త్రానికి అనుగుణంగా ఉండాలని, టెంపుల్ టూరిజానికి ఇవి గ్రోత్ ఇంజిన్లు అయ్యేలా చూడాలని చెప్పారు. 'దేవాలయ భూములు ఆక్రమణకు గురవ్వకుండా, ఆస్తులను పరిరక్షించేలా.. వాణిజ్య సంస్థలకు లీజుకు ఇచ్చేందుకు కమిటీ వేసి సమగ్ర విధానాన్ని తీసుకురావాలి. దీంతో వచ్చే ఆదాయాన్ని తిరిగి ఆలయాల అభివృద్ధికి వినియోగించాలి. ఈ క్రమంలో ఎక్కడా భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలి. దేవాదాయ భూములు హోటళ్లకు లీజుకు ఇచ్చినప్పుడు అక్కడ శాఖాహారం మాత్రమే అందించేలా అనుమతి ఇవ్వాలి.' అని ముఖ్యమంత్రి చెప్పారు.

బాలాజీ ఆలయ నిర్మాణ నిధి' ఏర్పాటు చేసి... రాష్ట్రంలో ప్రతీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున కొత్త ఆలయం నిర్మాణం చేపట్టాలి. ఆలయాలు నిర్మించి, నిర్వహణ విస్మరించొద్దు... ఆలయ కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా నిత్యం దూపదీప నైవేద్యాలు అందేలా చూడాలి. దేవాలయాలపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం 50 వేలకు పైగా ఆదాయం ఉన్న ఆలయాల్లో మాత్రమే సీసీ కెమేరాలు ఉండగా... 6సీ కేటగిరీ కింద నోటిఫైడ్ అయిన 24,538 ఆలయాల్లోనూ సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో ద్వాదశ జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తిపీఠం రెండూ కొలువైన ఒకే ఒక్క క్షేత్రం శ్రీశైలమని... తిరుమల తిరుపతి స్థాయిలో శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీశైలంలో దేవాదాయ శాఖ భూములు పరిమితంగా ఉన్నందున ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. ఇకపై ప్రైవేట్ సంస్థలు, వ్యక్తులకు భూకేటాయింపుల విషయంలో ఆచితూచి వ్యవహరించాలని స్పష్టం చేశారు. శ్రీశైలంలో వసతి గృహాలు ప్రభుత్వమే నిర్మించేలా చూడాలని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం నోటిఫైడ్ ఆలయాలకు ఏడాదికి రూ.1,300 కోట్లకుపైగా ఆదాయం వస్తోంది. అందులో రూ.850 కోట్లు టాప్ 7 ఆలయాల నుంచి సమకూరుతోంది. రూ.5 లక్షలు కన్నా ఎక్కువ ఆదాయం వచ్చే ఆలయాల నుంచి 9 శాతం మొత్తాన్ని కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) కింద జమచేస్తున్నారు. 2024-25లో సీజీఎఫ్‌కు రూ.149 కోట్లు రాగా... రాష్ట్రంలో వివిధ ఆలయాల్లో రూ.111 కోట్లతో 48 పనులు జరుగుతున్నాయి. మొత్తం నోటిఫైడ్ ఆలయాలు 25,028 కాగా, వీటిలో ప్రస్తుతం రూ.50 లక్షల పైన ఆదాయం వచ్చే 6ఏ కేటగిరి ఆలయాలు-169, రూ.15 లక్షల నుంచి రూ.50 లక్షలు వరకు ఆదాయం ఆర్జిస్తున్న 6బీ కేటగిరీ ఆలయాలు-321, రూ.15 లక్షలు కన్నా తక్కువ ఆదాయం వచ్చే 6సీ కేటగిరీ ఆలయాలు-24,538 ఉన్నాయని పేర్కొన్నారు.

## మళ్లీ సిద్ధార్థ సంస్థలకే దేవాదాయ భూములు

# పని చేసిన కులం కార్డు



**విజయవాడ :** ఏపీలో లీజుల మాటున అన్యాక్రాంతమవుతున్న దేవుడి ఆస్తుల్ని వాటి అనుభవదారులకే కట్టబెట్టేలా ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న భూములు అన్యాక్రాంతమవుతున్నా ఆ శాఖ వాటిని కాపాడే ప్రయత్నాలు చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. లీజుల్ని పొడిగిస్తే అవి ఎప్పటికీ దేవుళ్లకు దక్కవని అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా ప్రభుత్వం ఖాతరు చేయడం లేదుఇటీవల విజయవాడలో ప్రముఖ విద్యా సంస్థలకు దేవాదాయ శాఖ భూమి లీజును పొడిగించే అంశం వెలుగు చూసింది. నగరం నడిబొడ్డున వందల కోట్ల ఖరీదు చేసే దుర్గగుడి ఆలయ భూముల్ని నామమాత్రపు ధరతో 50ఏళ్ళ పాటు లీజుకు ఇచ్చే ప్రతిపాదనల్ని దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు అడ్డుకున్నారు.వ్యాప్తంగా దేవాదాయ శాఖకు ఉన్న భూములపై సమగ్రంగా సర్వే జరిపించడంతో పాటు కొత్త లీజుల్ని పొడిగించడానికి సర్వే చేపట్టాలని ఆదేశించినా ఫలితం లేకపోయింది. బెజవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి చెందిన విలువైన భూముల్ని లీజుకు ఇవ్వడానికి ఏకంగా నిబంధనల్ని సవరిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. న్యాయపరమైన అభ్యంతరాలు తోసిపుచ్చి జారీ చేసిన జీవో చర్చనీయాంశంగా మారింది.ఏపీలో దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న వేల ఎకరాల భూముల్లో విలువైన భూములన్నీ రాజకీయ నేతల సిఫార్సులతో కూడిన లీజుల్లోనే ఉన్నాయి. వీటిపై నామ మాత్రపు ఆదాయం మాత్రమే సమకూరుతోంది. ఈ క్రమంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 139 వివాదాస్పదం అవుతోంది. దేవాదాయ శాఖలో ప్రస్తుతం పూర్తి స్థాయి కమిషనర్ లేరు. ఐఏఎస్ అధికారులు విధులు నిర్వర్తించాల్సిన శాఖలో దుర్గగుడి ఈవోకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.ఈ క్రమంలో ఏప్రిల్ 17న దేవాదాయ శాఖ ఇంఛార్జి కమిషనర్ హోదాలో ప్రభుత్వానికి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ హిందూ ధార్మిక సంస్థలు, దేవాదాయ సంస్థల స్థిరాస్తుల లైసెన్స్ నిబంధనలు 2003లో మార్పుల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఏపీలో ఛారిటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థలకు భూముల్ని కేటాయించే విషయంలో నిబంధనల్ని సడలించాలని ఆ లేఖల పేర్కొన్నారు. ఇంఛార్జి కమిషనర్ లేఖపై ప్రభుత్వం ఆగమేఘాలపై స్పందించింది. ఏపీ దేవాదాయ శాఖ పరిధిలోని వ్యవసాయేతర భూముల లీజుల నిబంధనల్ని సడలిస్తూ జీవో జారీ చేశారు. దేవాదాయ భూముల లీజుల్లో ఉన్న నిబంధనల్లో మార్పులు చేసేలా సబ్ క్లాజ్‌లను చేర్చారు.దీని ప్రకారం ఏపీ ఛారిటబుల్ అండ్ హిందూ మత సంస్థల చట్టం 1987 సెక్షన్ 2(5) ప్రకారం గుర్తించిన ప్రముఖ సంస్థలు ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ, లాభాపేక్షరహితంగా సేవా కార్యక్రమాలను 20ఏళ్లకు పైబడి నిర్వహిస్తుంటే వారికి లీజుల్ని పొడిగించడం, బహిరంగ వేలం లేకుండానే భూముల్ని కేటాయించడం, నామమాత్రపు ధరకు భూముల్ని కేటాయిస్తారు. అయా సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలను సజావుగా కొనసాగించేందుకు ఈ నిబంధనలు చేరుస్తున్నట్టు జీవో దేవాదాయ శాఖ పేర్కొంది.దేవాదాయ శాఖ జారీ చేసిన జీవో నంబర్139 కొన్ని సంస్థలకు లబ్ధి చేకూర్చడానికేనని అనుమానాలు ఉన్నాయి. విజయవాడలో ప్రముఖ విద్యా సంస్థ యాభై ఏళ్లుగా దుర్గగుడి భూముల్ని లీజుకు తీసుకుంది. మరో యాభై ఏళ్లకు లీజుకు ఇవ్వాలని చేసిన విజ్ఞప్తిని దేవాదాయ శాఖ లీగల్ విభాగం అభ్యంతరం వ్యక్తం చేసింది.వందేళ్లకు పైబడిలీజులో ఉంటే అయా సంస్థలకే యాజమాన్య హక్కులు లభిస్తాయని, దేవాదాయ శాఖ నష్టపోతుందని అభ్యంతరం వ్యక్తం చేసింది. లీజు ముగియడంతో వాటిని 7ఏళ్ల లోపు గడువుతోనే కొత్త లీజులు మంజూరు చేయాలని ప్రతిపాదించారు. పాత లీజుల్ని రద్దు చేయకుండా కొనసాగించుకుంటూ వెళ్లడం భూములపై ప్రభుత్వమే యాజమాన్య హక్కుల్ని వదులుకున్నట్టు అవుతుందని హెచ్చరించారు.ఈ మేరకు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కమిషనర్ మధ్య లేఖలు నడిచినట్టు తెలుస్తోంది. అనూహ్యంగా కమిషనర్ నిబంధనల్లో సవరణలు చేయాలని కోరిన పదిహేను రోజుల్లోనే జీవో వెలువడటం వెనుక ఏం జరిగిందనేది ఆసక్తికరంగా మారింది.

# ఇక రియల్ పరుగులేనా

**విజయవాడ:** ఆంధ్రుల రాజధాని అమరావతి పునః ప్రారంభ పనులు షురూ అయ్యాయి. గత ఐదేళ్లుగా నిలిచిపోయిన పనులను తిరిగి పట్టాలెక్కించే పనిలో ఏపీ ప్రభుత్వం పడింది. ఇందులో భాగంగా అమరావతి పునః ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఇందుకు దేశ ప్రధాని నరేంద్ర మోదీని ముఖ్య అతిథిగా ఆహ్వానించింది. భారీ సభా వేదికపై నుంచి కీలకమైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునరుద్ధరణ సహా రాష్ట్ర పరిధిలో రూ.58,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీ మే 2వ తేదీన శంకుస్థాపన చేశారు. అంతేకాదు రాజధాని నిర్మాణానికి పూర్తి మద్దతు ఉంటుందని హామీనిచ్చారు. అమరావతి అంటే కేవలం ఒక నగరం మాత్రమే కాదని? ఒక శక్తి అంటూ వ్యాఖ్యానించారు.రాజధాని పనుల పునరుద్ధరణ పనుల నేపథ్యంలో రియల్ ఎస్టేట్ వర్గాల్లో మళ్లీ ఆశలు చిగురుస్తున్నాయి. గత ఐదేళ్లలో పూర్తిగా డీలాపడిపోయిన పరిస్థితి ఉండగా? ప్రస్తుతం పునర్ధురణ పనులు జరుగుతుండటంతో పెట్టుబడి పెట్టేందుకు చాలా మంది ఆసక్తి చూపే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రభుత్వం చర్యలు? డెవలపర్ల, ఇన్విస్టెర్లలో అత్మవిశ్వాసాన్ని పెంచే దిశగా ఉన్నాయని అభిప్రాయపడు తున్నారు. అమరావతి నిర్మాణం పునః ప్రారంభంలో భాగంగా అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు భవనాలు, జ్యుడీషియల్ రెసిడెన్షియల్ క్వార్టర్ల నిర్మాణంతో పాటు 5,200 కుటుంబాలకు ఇళ్ల భవనాలు సహా రూ.49,000 కోట్ల విలువైన 74 ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. అమరావతి నగరం కల సాకారమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి పనులు? ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని వేగవంతం చేస్తాయని చెప్పారుకీలకమైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయడంతో ముఖ్యంగా అమరావతి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ రంగం పునరుద్ధరణకు మంచి అవకాశాలు ఉన్నాయని క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు బయన శ్రీనివాసరావు ఆశాభావం వ్యక్తం చేశారు.ఆరు నెలలుగా డెవలపర్లు, ఇన్వెస్టర్లలో సెంటిమెంట్లో సానుకూల మార్పును గమనించామని ఆయన చెప్పారు. ముఖ్యంగా అమరావతి పనులు పట్టాలెక్కడంతో పాటు ప్రభుత్వం తరపున క్రియాశీలక భాగస్వామ్యం ఉండటంతో రియల్ ఎస్టేట్ మార్కెట్ లో స్పష్టత, విశ్వాసం పుంజుకున్నాయని చెప్పారు

## మే 7 నుంచి కొత్త రేషన్‌కార్డులకు దరఖాస్తుల స్వీకరణ

**అమరావతి:** రాష్ట్రంలో మే 7నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీకి దరఖాస్తులు స్వీకరిస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కొత్త కార్డులు జారీ, రేషన్‌కార్డు స్ప్లిట్, కొత్త సభ్యుల చేరిక, చిరునామా మార్పులు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు రేషన్‌కార్డుల్లో మార్పుల కోసం 3.28లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్‌కార్డును జారీ చేస్తామని చెప్పారు. ఇందులో కుటుంబసభ్యుల పేర్లు చక్కగా కనిపించేలా ఉంటుందన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే గడిచిన ఆరు నెలలుగా తీసుకున్న రేషన్ వివరాలు కనిపిస్తాయని చెప్పారు. “దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఈ కార్డు వెసులుబాటు కల్పిస్తుంది. నెలరోజులపాటు ఈ రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి పౌరులు తమ వివరాలు తెలుసుకోవచ్చు. జూన్ నుంచే స్మార్ట్ కార్డులు జారీ అవుతాయి. ప్రస్తుతం 95 శాతం మేర ఈ కేవైసీ పూర్తి అయింది. ఈకేవైసీ పూర్తి అయిన వారు కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ నెల 12 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తాం”అని తెలిపారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులందరికీ పంట నష్ట పరిహారం అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు 1.50 కోట్ల మందికి దీపం పథకం ద్వారా లబ్ధి కలిగిందన్నారు. పాఠశాలలకు 25 కేజీల ఫైన్ క్వాలిటీ రైస్ ఈ ఏడాది నుంచి సరఫరా చేయబోతున్నామని వెల్లడించారు.

## పోలవరం ప్రాజెక్టు పూర్తితో నదుల అనుసంధానంకు శ్రీకారం



-మొదటిపేజీ తరువాయి

కల్లా పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాల్సి ఉంది. అందువల్ల మీరంతా సహకరించి లక్ష్యాన్ని కంటే ముందుగా పూర్తయ్యేటట్లు ప్రయత్నించాలని కోరారు. ఎగువ కాఫర్ డ్యామ్ బలోపేతం చేసేలా నిర్మిస్తున్న బట్రస్ డ్యామ్, గ్యాప్-2 డి వాల్ పనులను మంత్రి నిమ్మల పరిశీలించారు. ప్యానల్ అఫ్ ఎక్స్పర్ట్స్ టీం తో మాట్లాడి సాంకేతిక వివరాలు తెలుసుకు న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్ట్ కు మొదటి ప్రాధాన్యత ఇస్తున్న అంశాన్ని మంత్రి వారి దృష్టికి తీసుకువచ్చా రు. ప్రమాణస్వీకారం చేసిన వెంటనే పోలవరం ప్రాజెక్ట్ ను సందర్శించిన విషయాన్ని వారికి గుర్తు చేశారు. అలాగే అధికారంలోకి వచ్చిన ఈ పది నెలల కాలంలో మూడుసార్లు పోలవరం ప్రాజెక్టుని ఆయన సందర్శించారన్నారు. అంతేకాకుండా పనుల షెడ్యూల్ ని నిర్ణయించి ప్రతి 15 రోజులకు ఓసారి సచివాలయంలో సమీక్షిస్తున్నారన్నారు.
అందువల్లనే పోలవరం ప్రాజెక్టు పనులు పరుగులు పెడుతున్నాయని చెప్పారు.
రాష్ట్ర అభివృద్ధి, పోలవరం ప్రాజెక్ట్ పైనే ఆధారపడి ఉందన్న అంశాన్ని మంత్రి వారికి విశదీకరించారు. అందులో భాగంగా పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి ఐతే, గోదావరి జలాలు కరువు ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమ కు తరలించడం సాధ్యం అవుతుందన్నారు. ఇప్పటికే గ్యాప్-2 లో డి వాల్ నిర్మాణం పనులు, ఎగువకాఫర్ డ్యామ్ బలోపేతం చేయడానికి వీలుగా నిర్మిస్తున్న బట్రస్ డ్యామ్ పనులు వేగంగా జరుగుతున్నా యన్నారు. గ్యాప్ -1, గ్యాప్ -2,తో పాటు మిగిలిన పనులకు సంబందించిన డిజైన్స్ కు, త్వరిత గతిన అనుమతులు ఇస్తే, అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయగలుగుతాం అని నిపుణులను మంత్రి నిమ్మల కోరారు. ప్యానల్ అఫ్ ఎక్స్పర్ట్స్ కమిటీ, సిడబ్ల్యూసి, పిపిఎ, ఆఫ్రి, మరియు ఏజెన్సీ లు సమన్వయం తో పని చేస్తూ లక్ష్యానికి ముందే పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాలని మంత్రి రామానాయుడు సూచించారు.

## అవకతవకలకు పాల్పడితే కాంట్రాక్టర్‌లపై కఠిన చర్యలు



-మొదటిపేజీ తరువాయి

చెప్పబడే కార్మికులను గత ప్రభుత్వం తీవ్రంగా మోసం చేయడంతో పని లేక రోడ్డున పడిన పరిస్థితులు కూడా ఉన్నాయని మంత్రి అన్నారు. ముఖ్యంగా గత సీఎం జగన్మోహన్ రెడ్డి అన్ని రంగాల్లో కార్మికులను అణచివేతకు గురిచేశారని చెప్పారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పుడిప్పుడే కార్మికుల జీవనస్థితిగతులు మెరుగుపడు తున్నాయని చెప్పారు. ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులు ఉచిత ఇసుకతో ప్రతిరోజు ఉపాధి పొందుతూ రెట్టింపు ఆనందంతో ఉన్నారనిచెప్పారు. ఇక అధికారులు ప్రభుత్వం కార్మికుల కోసం అందజేస్తున్న ప్రతి పథకాలపై కార్మికులకు అవగాహన పెంచాలన్నారు. చంద్రన్న బీమాలో ప్రతి కార్మికుడు నమోదయ్యేలా చూడాలన్నారు. అదేవిధంగా లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రభుత్వం తీసుకువచ్చినా అనేక ఆధునిక విధానాలపై అధికారులు కార్మికులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ-శ్రమ్ పోర్టల్ లో కార్మికులను నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఏపీ హోల్డర్స్ మరియు ఈ శ్రాం హోల్డర్స్ సంఖ్యను పెంచాలని అధికారులని ఆదేశించారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ డిస్పెన్సరీలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి స్పష్టం చేశారు.లేబర్ డిపార్ట్‌మెంట్ మొబైల్ యాప్ ద్వారా ప్రజలు సేవలను మరింత సులభంగా పొందే అవకాశం ఉందని యాప్ పై ప్రజలకు పూర్తిస్తాయి అవగాహన పెంచలన్నారు. ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్” లక్ష్యంతో వాట్సాప్ గవర్నెన్స్, టూల్స్,గ్రీవెన్స్ మేనేజ్‌మెంట్ వంటి ఫీచర్లను యాప్‌లో అనుసంధానం చేసిన ఈ ఆధునిక విధానం కార్మికులకు చాలా ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ ఆఫ్ లేబర్ శేషగిరి బాబు, అడిషనల్ ప్రిన్సిపల్ సెక్రటరీ గంధం చంద్రుడు ఫ్యాక్టరీస్ అధికారులు పాల్గొన్నారు.

## సంపాదకీయం


# యుద్ధాల నుండి అభివృద్ధికి

వియత్నాం పేరు వినగానే, ఒక గొప్ప పోరాట చరిత్ర మన కళ్ల ముందు మెదులుతుంది. ప్రపంచంలో ఎన్నో యుద్ధాలు చూసిన, ఎంతో సహనాన్ని, త్యాగాన్ని నిలబెట్టుకున్న దేశం వియత్నాం. ఇటీవలే హోచిమిన్ సిటీలో జరిగిన వియత్నాం పునరేకీకరణ యాభయ్యవ వార్షికోత్సవ కార్యక్రమానికి వియత్నాం ప్రభుత్వ ఆహ్వానంపై హాజరై వచ్చాను. అక్కడి అనుభవాలు, చరిత్ర, ప్రజల చైతన్యం నన్ను ఎంతో ప్రభావితం చేశాయి. వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి థులామ్ ను మన భారతీయ సంప్రదాయం ప్రకారం సత్కరించే అవకాశం కలిగింది. వలసల నుండి విజయవంతమైన ప్రజా పాలన దిశగా.. వియత్నాం చరిత్ర అనేది వలస పాలనలపై తిరుగుబాటు, స్వతంత్ర ఉద్యమాల విజయం, ప్రజా కేంద్రిత పాలన వికాసాన్ని చూపిస్తుంది. ఫ్రెంచ్ వలస పాలన నుంచి విముక్తి పొందిన తర్వాత కొరియా, అమెరికాలతో మానవ చరిత్రలో అత్యంత ఘోరమైన యుద్ధాలను ఎదుర్కొంది. అమెరికాతో యుద్ధంలో 30 లక్షల మంది చనిపోయారు. 20 లక్షల మంది గాయపడ్డారు. మూడు లక్షల మంది కనిపించకుండా పోయారు. అధునాతన యుద్ధ సామాగ్రి వున్న అమెరికాతో తలపడి 59 వేల మంది అమెరికన్ సైనికులను హతమార్చింది. ఇది వారి పోరాట శక్తికి నిదర్శనం. హోచిమిన్ సిటీలోనికు కు చి జిల్లాలో, సుమారు 250 కిలోమీటర్లకు పైగా విస్తరించిన భూగర్భ సొరంగాలు మానవ శక్తి ఎంత దృఢంగా ఉండగలదో చూపిస్తున్నాయి. ఇవి గెరిల్లా యుద్ధ కేంద్రాలుగా, ఆయుధ నిల్వలుగా, ఆసుపత్రులుగా, వంట గదులుగా, పొలిటికల్ మీటింగ్ రూం లాగా యుద్ధ కాలంలో ఉపయోగించేవారు. 1940లో మొదట ఫ్రెంచ్ వలస పాలనకు ప్రతిఘటనగా తవ్విన టన్నెళ్లు, అమెరికాతో యుద్ధంలో మరింతగా పెంచి ఉపయోగించారు. యుద్ధాలే కాదు, రసాయనాల పీడ కూడా యుద్ధంలో అమెరికా 'ఏజెంట్ ఆరంజ్' లాంటి రసాయనాలు వాడి వియత్నాంను గెలవాలనుకుంది. అయినా వియత్నాం వీరులు వాటిని ఎదుర్కొన్నారు. వీటి వల్ల 30 లక్షల మిలియన్ల మంది ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడింది. క్యాన్సర్, జనన లోపాలు, శారీరక వైకల్యాలు యుద్ధం ముగిసిన తర్వాత పుట్టిన తరాలపై కూడా ప్రభావం చూపించాయి. 1986లో ప్రారంభించిన "డోయ్ మోయ్" ఆర్థిక సంస్కరణల ద్వారా, వియత్నాం కేంద్ర ప్రణాళిక విధానాల నుంచి మార్కెట్ ఆధారిత విధానాల వైపు సాగింది. అయితే, ప్రజల అవసరాలే కేంద్రబిందువుగా కొనసాగాయి. ఫలితంగా పేదరికం 70 శాతం నుంచి 1.9 శాతానికి తగ్గింది. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో వియత్నాం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం కొత్త పుంతలు తొక్కి విజయవంతం కాగలిగింది. 1975 యుద్ధం తర్వాత వియత్నాం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 నాటికి 70 శాతం ప్రజలు పేదరికంలో జీవించేవారు. అటువంటి పరిస్థితిలో 1986లో 'డోరు మోరు' పేరుతో వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ఆర్థిక సంస్కరణలు ప్రారంభించింది. ఫలితంగా పేదరికం 70 శాతం నుంచి 1.9 శాతానికి తగ్గింది. విదేశీ పెట్టుబడులకు అవకాశాలు ఇచ్చినప్పటికీ ప్రజల ప్రయోజనాలే కేంద్రంగా ఉంటున్నాయి. 1990 తర్వాత వియత్నాం జిడిపి ఏటా 6 శాతానికి పైగా పెరుగుతూనే ఉంది. 2024లో వియత్నాం జిడిపి 476.3 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇది 2023లోని 5.05 శాతం వృద్ధితో పోలిస్తే 7.09 శాతం వృద్ధిని సూచిస్తుంది. ఎగుమతులు 14.3 శాతం పెరిగి 405.53 బిలియన్ డాలర్లకు చేరాయి, ఇది దేశ ఆర్థిక వృద్ధికి ముఖ్య కారణం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 9.4 శాతం పెరిగి 25.35 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇది దేశ ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేసింది. ఇదంతా కమ్యూనిస్టు పాలనలో వియత్నాం సాధించిన అభివృద్ధి. వియత్నాంలో సైన్యానికి, యువతకు ప్రాధ్యాన్యత ఇస్తున్నట్లు కనబడింది. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఉత్తర, దక్షిణ వియత్నాంల ఏకీకరణ యాభయ్యవ వార్షికోత్సవంలో ఆర్మీ మేజర్ జనరల్ చాన్ నాక్ థు, యువత తరపున ఒక యువతి మాట్లాడారు. వియత్నాం విజయం సైనిక పరమైనదేగాక, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా విజయవంతమైన ప్రయోగం. ప్రజల చిత్తశుద్ధి, నాయకత్వ నిబద్ధత, గణనీయమైన యువత పాత్ర, భాగస్వామ్య పాలన వంటి అంశాలు, భారత్ వంటి దేశాలు నేర్చుకోవాల్సిన అంశాలు. పారదర్శకతతో కూడిన కమ్యూనిజం ప్రజల మద్దతుతో ఎలా విజయవంతం అవుతుందనడానికి వియత్నాం ఉదాహరణ. అంతిమంగా చెప్పాల్సిందేమంటే విజయం అనేది సాధన కాదు, అది ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడమే. ఈ ఉత్సవాలకు స్పెయిన్ నుండి వచ్చిన మహిళా ప్రతినిధి నా పక్కనే కూర్చుని వున్నపుడు 'ఇక్కడ ప్రతిపక్షం లేకుండా ప్రజల అసంతృప్తి వంటివి ఎలా ఉండవా?' అన్న చర్చ వచ్చింది. దానికి ఆమె తానే సమాధానమిస్తూ, 'ప్రజలను పాలనలో భాగస్వాములుగా చేసి వారికి అవసరమైనవి సమకూర్చగలిగితే వారిలో అసంతృప్తికి చోటుండదు. బహుళ పార్టీ వ్యవస్థతో వాళ్లకు పనీ లేదు' అని పేర్కొన్నారు. ఇది వియత్నాం విజయ రహస్యానికి అద్భుతమైన వ్యాఖ్యానం.

# బ్రిటిషర్లకి విప్లవ బాణం అల్లూరి

విప్లవ వీరుడు అల్లూరి సీతా రామరాజు గురించి తెలియని వారుండరు. మన్యం ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేసి, వారి కోసం ప్రాణ త్యాగం చేసిన అమరుడైన అల్లూరి, అక్కడి ప్రజలకు దైవ సమానుడై, భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడుగా, మన్యం వీరుడుగా, అగ్గి పిడుగుగా ప్రసిద్ది గాంచిన పోరాట యోధుడు సీతారామరాజు. మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి. ఆయన ఒక మహోజ్వల శక్తి. ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరా స్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరు లతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడు. రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కునుకులేకుండా చేసిన సీతారామరాజు.. తనను నమ్ముకు న్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేశాడు. సీతారామరాజు జన్మదినం 1897 జూలై 4.. హేవళంబి నామ సంవత్సరం, ఆషాఢ మాసం, శుద్ధ పంచమి – 23 ఘడియల 30 విఘడియలు. (సాయంకాల 4 గంటలకు) మఖా నక్షత్రయుక్త వృశ్చిక లగ్నం. వారి స్వగ్రామం ఇప్పటి పశ్చిమ గోదావరి జిల్లాలోని మోగల్లు ,అయినా విజయనగరం దగ్గరి పాండ్రంగిలో తాతగారైన (మాతామహుడు) మందలపాటి శ్రీరామరాజు ఇంట రాజు జన్మించాడు. అయితే పెరిగింది మాత్రం పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో. రామరాజు తండ్రి వెంకట రామరాజు, తల్లి సూర్యనారాయణమ్మ. 9వ తరగతి వరకు చదివిన అల్లూరి.. సంస్కృతం, జోతిష్యశాస్త్రం, జాతక శాస్త్రం, విలువిద్య, గుర్రపు స్వారీలో ప్రావీణ్యం పొందారు. 1917లో విశాఖపట్నం జిల్లా క్రిష్ణదేవీపేట ద్వారా మన్యంలోకి అడుగుపెట్టారు. రాజు కుటుంబం 1918 వరకు తునిలోనే ఉంది. ఆ కాలంలోనే చుట్టుపక్కలగల కొండలు, అడవులలో తిరుగుతూ, గిరిజనుల జీవన విధానాన్ని గమనిస్తూ ఉండేవాడు. ధారకొండ, కృష్ణదేవీ పేట మొదలైన ప్రాంతాలు ఈ సమయంలో చూసాడు. వత్స వాయి నీలాద్రిరాజు వద్ద జ్యోతి ష్యం, వాస్తు శాస్త్రం, హఠ యోగం, కవిత్వం నేర్చుకున్నాడు. సూరి అబ్బయ్యశాస్త్రి వద్ద సంస్కృతం, ఆయుర్వేదం నేర్చుకున్నాడు. మన్యం ప్రజల దీన స్థితిగతులను పరిశీలించి, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా విప్లవానికి సిద్ధం కావాలని మన్యం ప్రజలను పురిగొల్పాడు. చిన్నప్పటినుండి సీతారామరాజులో దైవ భక్తి, నాయకత్వ లక్షణాలు, దాన గుణం అధికంగా ఉండేవి. నిత్యం దైవ పూజ చేసేవాడు. తుని సమీపంలో పెదతల్లి ఉన్న గోపాల పట్టణంలో సీతమ్మ కొండపై రామలింగేశ్వరాలయంలో కొంత కాలం తపస్సు చేశాడు.

1916 ఏప్రిల్ 26 న ఉత్తర భారతదేశ యాత్రకు బయలు దేరాడు. బెంగాలులో సురేంద్రనాథ బెనర్జీ వద్ద అతిథిగా కొన్నాళ్ళు ఉన్నాడు. తరువాత లక్నోలో జరిగిన కాంగ్రెసు మహాసభకు హాజరయ్యాడు. కాశీలో కొంతకాలం ఉండి సంస్కృత భాషను అధ్యయనం చేశాడు. ఈ యాత్రలో ఇంకా బరోడా, ఉజ్జయిని, అమృత్ సర్, హరిద్వార్, బదరీనాథ్, బ్రహ్మకపాలం మొదలైన ప్రదేశాలు చూసాడు. బ్రహ్మ కపాలంలో సన్యాసదీక్ష స్వీకరించి, యోగిగా తిరిగి వచ్చాడు. ఈ యాత్రలో అనేక భాషలు, విద్యలు కూడా అభ్యసించాడు. గృహవైద్య గ్రంథము, అశ్వ శాస్త్రము, గజ శాస్త్రము, మంత్ర పుష్పమాల, రసాయన ప్రక్రియలు వంటి విషయాల గ్రంథాలను స్వయంగా వ్రాసుకొని భద్రపరచు కొన్నాడు. అనేక యుద్ధ విద్యల్లోను, ఆయుర్వేద వైద్య విద్యలోను ప్రావీణ్యుడవటం చేత త్వరలోనే రాజు చుట్టుపక్కల ప్రాంతాల




ప్రజలకు ఆరాధ్యుడయ్యాడు. మన్యం ప్రజల కష్టాలను నివారించడానికి ప్రయత్నించేవాడు. ముహూర్తాలు పెట్టడం, రక్షరేకులు కట్టడం, మూలికా వైద్యం, చిట్కా వైద్యం, రామాయణ భారత భాగవత కథలు వినిపించడం చేసేవాడు. భక్తి చూపేవారు. 1918 ప్రాంతంలో కొంగసింగిలో ఒక మోదుగ చెట్టు క్రింద మండల దీక్ష నిర్వహించాడు. ఇతనికి అతీంద్రియ శక్తులున్నాయని ప్రజలు భావించేవారు. బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేసింది. ఆ రోజుల్లో ఏజన్సీ ప్రాంతంలోని ప్రజలు తెల్లదొరల చేతిలో అనేక దురాగతాలకు, దోపిడీలకు, అన్యాయాలకు గురయ్యేవారు. శ్రమదోపిడి, ఆస్తుల దోపిడి, స్త్రీల మానహరణం సర్వసాధారణంగా జరుగుతూ ఉండేవి. మన్యంలో గిరిజనుల జీవితం దుర్భరంగా ఉండేది. పోడు వ్యవసాయం చేసుకుంటూ, అటవీ ఉత్పత్తులను సేకరించి వాటిని అమ్ముకుని జీవించే వారిపై బ్రిటీషువారు ఘోరమైన దురాగతాలు చేసేవారు. రక్షిత అటవీప్రాంతం పేరుతో పోడు కొరకు చెట్లను కొట్టడాన్ని నిషేధించింది ప్రభుత్వం. గిరిజనులకు జీవనాధారం లేకుండా చేసింది. అటవీ ఉత్పత్తుల సేకరణలో కూడా అడ్డంకులు సృష్టించింది. మన్యం వాసుల కష్టాలను కడతేర్చటానికి, తెల్లదొరల దోపిడీని ఎదుర్కో వడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటానికి సిద్ధ మైనాడు. చుట్టుపక్కల 30, 40 గ్రామాల ప్రజలకు రాజు నాయకుడయ్యాడు. గంటందొర, మల్లుదొర, మొట్టడం వీరయ్యదొర, కంకిపాటి ఎండు పడాలు, సంకోజి ముక్కడు, వేగిరాజు సత్యనారాయణ రాజు (అగ్గిరాజు), గోకిరి ఎర్రేసు, బొంకుల మోదిగాడు వంటి సాహస వీరులు 150 మంది దాకా ఆయన అజమాయిషీలో తయార య్యారట. పోలీసు స్టేషన్లపై దాడి చేసి ఆయుధాలు ఎత్తుకెళ్ళడంతో విప్లవం ప్రారంభమైంది. 1922 ఆగస్టు 19న మహారుద్రాభిషేకం చేసి చింతపల్లి పోలీసు దోపిడీకి నిశ్చయించుకొన్నారు. ఆగష్టు 22న మన్యం విప్లవం ఆరంభమైంది. చింతపల్లి, కృష్ణదేవు పేట, రాజవొమ్మంగి, అడ్డతీగల, రంపచోడవరం, తదితర పోలీస్ స్టేషన్ లను ముట్టడించి ఆయుధాలను తీసుకెళ్లారు.

ప్రభుత్వం ప్రజలను పెడుతున్న కష్టాలను చూడలేని రాజు ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారు. 1924 మే 7న కొయ్యూరు గ్రామ సమీపంలో ఒక ఏటి వద్ద కూర్చొని, ఒక పశువుల కాపరి ద్వారా తనున్న చోటును పోలీసులకు కబురు పంపాడట. ఏటి ఒడ్డున స్నానం చేస్తూ ఉండగా పోలీసులు చుట్టుముట్టి రాజును బంధించారు. కొయ్యూరులో విడిది చేసి ఉన్న మేజర్ గుడాల్ వద్ద రాజును హాజరు పరిచారు. బందీగా ఉన్న అల్లూరి సీతారామ రాజును (ఒక చెట్టుకు కట్టివేసి) ఏ విచారణ లేకుండా గుడాల్ కాల్చి చంపాడు. తల్లికి కూడా రాజు మరణ వార్తను తెలియజేయలేదు. మే 8 న రాజు దేహాన్ని ఫొటో తీయించిన తరువాత దహనం చేసారు. అతని చితా భస్మాన్ని సమీపంలో ఉన్న వరాహ నదిలో కలిపారు. ఆ విధంగా కేవలం 27 ఏళ్ళ వయసులోనే అల్లూరి సీతారామరాజు అమరవీరు దయ్యాడు. రామరాజు చనిపోయే ముందు రూథర్ ఫర్డ్ తో సాగిన సంభాషణ ఆయన వ్యక్తిత్వానికి దర్పణం పడుతుంది... నీలాంటి వీరుడు మా దేశంలో పుట్టి ఉంటే అని రూథర్‌ఫర్డ్ అన్న సందర్భంలో...."రూథర్‌ఫర్డ్.. పొరపాటున కూడా అలా ఊహించవద్దు. ఇది నా మాతృభూమి. ఇక్కడి మట్టి పవిత్రం, నీరు పవిత్రం, గాలి పవిత్రం. నదులు, కొండలు సమస్తం పవిత్రం. ఈ జన్మకే కాదు.. వేయి జన్మలకైనా ఈ పుణ్యభూమిలోనే పుడతాను. నా ప్రజల సముచ్చ రణకే పాటుపడతాను". స్వరాజ్యం ఒకరిస్తే పుచ్చుకునే బిచ్చం కాదు. పోరాడి గెలుచుకునే హక్కు. రక్తమాంసాలు దారబోసి రక్షించుకోవాల్సిన వరం. నేను కోరేది సంపన్నులు, మేధావులు అనుభవించే స్వరాజ్యం కాదు. అట్టడుగున ఉన్న మనిషి కూడా స్వేచ్ఛా వాయువులు పీల్చే స్వరాజ్యం. ఎక్కడ భయానికి చావులేదో, ఎక్కడ ప్రతి మనిషి తల ఎత్తుకొని తిరగగలడో, ఎక్కడ ఒకరి కష్టాన్ని మరొకరు కొల్లగొట్టరో, ఏది ద్వేష అసూయలకు అతీతమైన సంఘమో అలాంటి సంఘాన్ని రామరాజ్యాన్ని నేను కోరు తున్నాను. నీ దుష్ట రాజ్యం నా జాతిని సర్వనాశనం చేసింది. ఆ కన్నీటి ప్రవాహాల్లో కరిగిన ఈ గుండె కరడుకట్టింది. మీ పాలనపై పగబట్టింది. రేగిన ఈ అగ్ని జ్వాల చల్లారదు. మీ అధికారం అంతమ య్యేంతవరకు, ఆఖరి తలప్రాణి ఈ గడ్డ వదలి పారిపోయేంత వరకు ఈ నిప్పుటేరులే, ఈ రక్త వర్షాలే, ఈ జీవన మరణ పోరాటమే..ఒక్క సీతారామరాజు చనిపోతే లక్షలాది సీతారామరాజులు ఉద్భవిస్తారు. ఒక్కొక్కడు ఒక్కొక్క విప్లవ వీరుడై విజృంభించి బ్రిటిష్ సామ్రాజ్యపు పునాదులు పెళ్లగిస్తారు. సీతారామరాజు ఒక వ్యక్తి కాదు.. సమూహశక్తి, సంగ్రామ భేరి, స్వాతంత్ర్య నినాదం.

# విశ్వజనీయ విశ్వకవి రవీంద్రుడు

జాతీయ గీత సృష్టికర్త, నోబెల్ అవార్డు గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ విశ్వ కవిగా ప్రపంచ వ్యాపిత గుర్తింపు పొందారు. వంగదేశంలో 1861 మే 7వ తేదీన శారదాదేవీలకు పద్నాలుగవ సంతానంగా జన్మించిన రవీంద్రనాథ్ ఠాగూర్ చిన్నతనం నుంచే సాహిత్యంపై మక్కువ పెంచుకున్నారు. ఇతరులకు భిన్నంగా, రవీంద్రుని బాల్యం గడిచింది. ఆముదం దీపం ముందు పుస్తకం పట్టుకొని కూర్చొని ఆవలిస్తూ కునికిపాట్లు పడుతూ చదివేవారు. నిద్ర లేవగానే ఇంటి తోటలోకి పోయి, ప్రకృతి సౌందర్యాన్ని చూచి ఆనందించే వారు. కథలంటే చెవి కోసు కొనేవారు. సామాన్య దుస్తులతో, నిరాడంబరంగా పెరిగారు. బాల్యంలో ఇంట్లోనే నాలుగు గోడల మధ్య ఉండవలసి రావటంతో, ఆయనకు బయటి ప్రపంచం అద్భుతంగా తోచేది. ప్రపంచమొక రహస్యమనీ, ఆ రహస్యాన్ని తెలుసుకోవాలనీ కుతూహల పడేవారు. రవీంద్రుడు పాఠశాలలో చదవడానికి ఇష్టపడక, ఇంటివద్దనే క్రమశిక్షణతో ప్రతి ఉదయం వ్యాయామం చేసి, లెక్కలు చేసి, చరిత్ర, భూగోళ పాఠాలను, సాయంత్రం చిత్రలేఖనం, ఆటలు, ఇంగ్లీషు అభ్యసించేవారు. ఆదివారాలలో సంగీత పాఠాలు, భౌతిక శాస్త్రం ప్రయోగాలు, సంస్కృత వ్యాకరణం నేర్చుకొనేవారు. బొమ్మలున్న ఆంగ్ల నవలలను స్వయంగా చదివేవారు. కాళిదాసు, షేక్స్పియర్ రచనలు ఇష్టపడి చదివారు. భాషను క్షుణ్ణంగా అభ్యసించి మాతృభాష అభిమానం పెంచుకొన్నారు. ఉన్నత విద్య కోసం ఇంగ్లాండుకు వెళ్లిన రవీంద్రుడు ప్రొఫెసర్ మార్లే ఉపన్యాసాలు విని, ఆంగ్ల సాహిత్యంపై మరింత అభిరుచి పెంచుకున్నారు. సాహితీవేత్తల ప్రసంగాలు విని వారితో సంభాషించి నాటకాలు, సంగీత కచేరీలకు హాజరై, ఆంగ్ల సంస్కృతీ సంప్రదాయాలను ఆకళింప జేసుకున్నారు. అక్కడ తన అనుభవాలను స్నేహితుడు భారతికి లేఖలుగా రాసేవారు. ఇంగ్లండులో ఉండగానే "భగ్న హృదయం" అనే కావ్యాన్ని విశ్వకవి రచించారు. విర్గరేర్ స్వప్న బంగ, సంగీత ప్రభాత అనే భక్తి గీతాలను కూడా రాశారు. ఆయన రచనల్లో గీతాంజలి గొప్పది. బెంగాలీ భాషలో రచించిన భక్తి గీతాలను "గీతాంజలి" పేరుతో ఆంగ్లంలోకి అనువదించారు.



అనంతరం దీన్ని అనేక ప్రపంచ భాషలలోకి తర్జుమా చేశారు. ప్రపంచ సాహిత్యంలో ఇది ఓ గొప్ప రచన. మానవుని కృంగదీసే నిరాశ నిస్పృహలు, సకల సృష్టిని ప్రేమభావంతో చూసి శ్రమ గొప్పదనాన్ని సూచించే మహత్తర సందేశం గీతాంజలిలోని ముఖ్యాంశం. ఈ రచనకే 1913 సాహిత్యంలో "నోబెల్ బహుమతి" లభించింది. "విశ్వకవి" అనే బిరుదును సాధించి పెట్టింది. నోబెల్ పొందిన తొలి భారతీయుడి గానే కాదు ఆసియాలోనే తొలి వ్యక్తిగా రికార్డులకు ఎక్కారు. రవీంద్రుడు బాల్యంలోనే అనేక పద్యాలు, వ్యాసాలు, విమర్శలు ప్రచురించారు. ఆయన రచించిన సంధ్యాగీత కావ్యాన్ని కవులందరూ మెచ్చుకొనేవారు. వందేమాతరం గీతాన్ని రచించిన బంకించంద్ర ఛటర్జీ కూడా రవీంద్రుని ప్రశంసించారు. రవీంద్రుడు కేవలం రచయితగానే కాదు, చిన్నారుల హృదయాలను వికసింపజేసే ప్రాచీన గురుకులాల తరహాలోనే "శాంతి నికేతన్"గా ప్రసిద్ధి గాంచిన "విశ్వభారతి విశ్వ విద్యాలయాన్ని" స్థాపించారు. అయిదుగురు విద్యార్థులతో ఆరంభించిన విశ్వభారతి క్రమంగా విస్తరించింది. ఉపాధ్యాయుల ఇళ్లలో విద్యార్థులు భోజనం చేసేవారు. ప్రాతఃకాలంలో నిద్ర లేచి కాలకృత్యాలు తీర్చుకొని, తమ గదులను తామే శు భ్రంచేసి స్నానం చేయడం, ప్రార్థనలు చేయడం, నియమిత వేళలలో నిద్ర పోవడం వారి దినచర్య. ఆరోగ్యం, పరిశుభ్రత, వాక్కు శుద్ధి, పెద్దలను, గురువులను గౌరవించడం ఇక్కడ నేర్పేవారు. 1919లో కళాభవన్ ను స్థాపించి విద్యార్థులకు విభిన్న కళలను నేర్పించేవారు. గ్రామాభ్యుదయమే, దేశాభ్యుదయమని భావించిన రవీంద్రుడు, "శ్రీనికేతాన్ని నెలకొల్పి, గ్రామ పునర్నిర్మాణానికి ఎంతో కృషి చేశారు. మొదట"వాల్మీకి ప్రతిభ" అనే నాటకాన్ని రచించిన విశ్వకవి,"తరువాత" అనే నాటకం రాశారు. రవీంద్రుడి కలం నుంచి జాలువారిన 'చిత్రాంగద నాటకం" ఆయనకు మంచి పేరు తెచ్చింది. "ప్రకృతి... ప్రతీక" అనే నాటకంలో ప్రపంచాన్ని విడిచి పెట్టిన సన్యాసి కథను వర్ణించారు. రవీంద్రుడు "కచదేవయాని, విసర్జన, శరదోత్సవ్, ముక్తధార, నటర్పూజ" మొదలగు అనేక నాటకాలు రచించారు. మతాలు వేరైనా, పరస్పర స్నేహంతో కలసి మెలసి ఉండాలనే సాంఘిక ప్రయోజనం, సందేశ మిళితమైన 'గోరా' నవల రవీంద్రుని కీర్తిని మరింత ఇనుమడింప జేసింది. రవీంద్రుడు మొదటి నుండి జాతీయ భావాలు ఉన్నవారు. హిందీ మేళాలో దేశభక్తి గీతాలను పాడారు. పృథ్వీరాజ్ పరాజయం గురించి ప్రబోధాత్మక పద్యనాటకాన్ని రచించారు. బ్రిటీష్ ప్రభుత్వం తిలక్ ను నిర్బంధించి నపుడు, రవీంద్రుడు తీవ్రంగా విమర్శించారు. బెంగాల్ విభజన ప్రతిఘటనోద్యమంలో రవీంద్రుడు ప్రముఖ వహించారు. జాతీయ నిధికి విరాళాలు. వసూలు చేశారు. రవీంద్రనాథ ఠాగూర్ 1896లో – జరిగిన కలకత్తా కాంగ్రెస్ సదస్సులో మొట్టమొదటిగా బంకించంద్ర చటర్జీ రచించిన "వందేమాతరాన్ని ఆలపించారు". రవీంద్రుడు వ్రాసిన 'జనగణమణ 'ను జాతీయ గీతంగా ప్రకటించేముందు "వందేమాతరం "జనగణమన"లో దేనిని జాతీయ గీతంగా ప్రకటించాలని సుదీర్ఘ చర్చ, తర్జన భర్జనలు జరిగాయి. అంతిమంగా రవీంద్రుడి 'జనగణమన'దే పైచేయి అయింది. దీంతో రాజ్యాంగ సభ కమిటీ అధ్యక్షుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 24న జనగణమన జాతీయ గీతంగా, వందేమాతరం జాతీయ గేయంగా ప్రకటించారు.

# శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం





**మే 6,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుప్రభాతంతో శ్రీ పద్మావతి అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహించారు.అనంతరం ఉదయం 6 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ సందర్భంగా ఆలయం సీనియర్ అర్చకులు బాబు స్వామి మాట్లాడుతూ శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మే 11 నుండి 13వ తేదీ వరకు



వార్షిక వసంతోత్సవాలు జరుగనున్నాయి అని అన్నారు. ఇందుకోసం మే 10వ తేదీ సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ నిర్వహిస్తారు అని తెలిపారు.ఉత్సవాల్లో భాగంగా మే 12వ తేదీ ఉదయం 9.45 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది అని చెప్పారు.వసంతోత్సవాలు జరిగే మూడు రోజులు మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు అని అన్నారు. రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో అమ్మవారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు అని భక్తులందరూ అమ్మవారి కృపకు పాత్రులు అవ్వాలని పిలుపునిచ్చారు.కాగా భక్తులు ఒక్కొక్కరు రూ.150/- చెల్లించి వసంతోత్సవంలో పాల్గొనవచ్చు అని ఈ ఉత్సవాల కారణంగా మే 11 నుండి 13వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవను టీటీడీ రద్దు చేసింది అని టిటిడి వారు ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారి ఆలయానికి హైదరాబాదు చెందిన దాతలు స్వర్ణ కుమార్ రెడ్డి ఎనిమిది పరదాలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ జీ.రమేష్, ఆలయ ఇన్స్పెక్టర్లు చలపతి, సుబ్బరాయుడు, ప్రసాద్, సుబాస్కర్ ఏవీఎస్వో జీ.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 77ను రద్దు చేయకుండా ఐసెట్ పరీక్ష నిర్వహిస్తే అడ్డుకుంటాం

**ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరాజ్**

**గుంతకల్లు మే 6 (ప్రజాజ్యోతి):** గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 77ను రద్దు చేయకుండా ఐసెట్ పరీక్ష నిర్వహిస్తే అడ్డుకుంటాం ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరాజ్ అన్నారు. మంగళవారం గుంతకల్లు పట్టణంలోని ఏబీవీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ శివరాజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 2020 లో తీసుకువచ్చినటువంటి జీవో నెంబర్ 77 ప్రైవేట్ కళాశాలలో పీజీ విద్యను అభ్యసించాలి అనుకునే పేద విద్యార్థుల పాలిట శాపం గా తయారయ్యింది. ఆనాడు జీవో నెంబర్ 77 ఆమోదం లోకి వచ్చిన రోజు నుండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎన్నో ఉద్యమాలను చేసి గత ప్రభుత్వ నాయకుల కు నిద్ర లేకుండా చేసింది.అది అలా ఉంచితే ఎలక్షన్ కి ముందు నేటి విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ తాము ప్రభుత్వంలోకి వచ్చిన వెంటనే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని తాను చేసిన యువగలం పాదయాత్రలో చాలాసార్లు ప్రస్తావించారు. కాగా వారి ప్రభుత్వం వచ్చి 327 రోజులు గడిచినా ఇంకా జీవో నెంబర్ 77 గురించి పట్టించుకోకపోవడం వారికి విద్యార్థుల మీద ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుంది. అది అలా ఉంచితే మే 7 2025 న ఐసెట్ ప్రవేశ పరీక్షలు జరగబోతున్నాయి. ఈ ఒక్క జీవో నెంబర్ 77 రద్దు చేయకుండా ఐసెట్ పరీక్షలు నిర్వహిస్తే ప్రైవేట్ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ చదవాలనుకునే పేద విద్యార్థుల పరిస్థితి ఏంటి అని నేడు ప్రభుత్వాన్ని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్




నిలదీస్తుంది . ఐసెట్ పరీక్షలకు ముందే జీవో నెంబర్ 77 ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అలా రద్దు చేస్తున్నట్టు ప్రకటించకపోతే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్ని ఉద్యమాలను చెయ్యడానికి అయిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వెనకడుగు వెయ్యదని హెచ్చరిస్తున్నాము,విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జీవో నెంబర్ 77 రద్దు చెయ్యాలని అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సాయికుమార్, నాయక్,విజయ్,వంశి,చైతు, చరణ్,అరుణ్, మున్నా పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలు పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యం విడనాడాలి

**బద్వేల్ మే 6 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలో మంగళవారం నాడు మున్సిపల్ ఉద్యోగ -కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బద్వేలు మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ కోశాధికారి కాలువ శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నప్పటికీ మున్సిపల్ కార్మికులకు గత సమ్మె కాలంలో ఇచ్చిన వాగ్దానాలకు జీవోలు జారీ చేయకపోగా, ప్రస్తుతం ఉన్న ఆప్కాస్ సంస్థను సైతం రద్దుచేసి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాలనుకోవడం దుర్మార్గమని, అటువంటి చర్యలను విరమించుకొని కార్మికులను పర్మినెంట్ చేయాలని స్థానిక మున్సిపాలిటీలో చెత్త తరలించే వాహనాలను పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించి వాహనాలపై పని చేస్తున్న కార్మికుల ప్రాణాలను కాపాడాలని, వాహనాలకు ఇన్సూరెన్సులు పూర్తిస్థాయిలో చేయాలని, గత సమ్మె కాలపు వేతనం మంజూరు చేయాలని, కార్మికులకు రక్షణ పరికరాలు అందించాలని,పట్టణ అవసరాలకు అనుగుణంగా పారిశుద్ధ్య వాహనాలను సమకూర్చాలని, చనిపోయిన కార్మికులకు ఎక్స్రేషియాలు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, సిబ్బందిని పెంచాలని పలుమార్లు అధికారులకి తెలియజేసినప్పటికీ సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని ఇప్పటికైనా కార్మికుల సమస్యలను పరిష్కరించుటకు నిర్లక్ష్య వైఖరిని విడనాడి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల రానున్న కాలంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కె. నాగేంద్రబాబు, యూనియన్ అధ్యక్షులు పులి శాంప్రవీణ్, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు,




కార్యదర్శులు బద్వేల్ ప్రవీణ్ కుమార్, నాగరపు సత్యరాజు, కమిటీ సభ్యులు ఇండ్ల చంద్రశేఖర్, పద్మిశెట్టిరామయ్య, పి.పి.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి మెట్టు మార్గంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

**టిటిడి ఈవో జె. శ్యామల రావు**





**మే 6,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వచ్చే భక్తులకు శ్రీవారి మెట్టు మార్గంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని టిటిడి ఈవో జె. శ్యామలరావు తెలిపారు. కాలినడకన వెళ్లే మార్గంలో టోకెన్లు పొందేందుకు భక్తులు అసౌకర్యానికి గురౌతున్నట్లు తెలియడంతో టిటిడి అదనపు సిహెచ్ వెంకయ్య చౌదరి, టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మంలతో కలిసి ఆయన మంగళవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ శ్రీవారి మెట్టు మార్గంలో టోకెన్లు పొందడానికి భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఆటోవాలాల నుండి సరైన సహకారం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలను ఆటోవాలాలు స్వప్రయోజనాలకు వాడుకుంటున్నట్లు, భక్తుల నుండి విచ్చలవిడిగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు శాశ్వత పరిష్కార మార్గం దిశగా చర్యలు తీసుకుంటామని ఈవో తెలిపారు.భక్తులకు టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించుకుని, మరింత మెరుగైన పటిష్టమైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. తిరుపతి నుండి శ్రీవారి మెట్టు మార్గం వరకు బస్సుల సంఖ్య పెంచడాన్ని మరియు టోకన్ల జారీ కౌంటర్లను పెంచే అంశాలను పరిశీలిస్తామన్నారు. భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ సేకరించి పటిష్ట సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి సీఈ సత్యనారాయణ, ఎస్ ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం, టిటిడి డిప్యూటీ ఈవో లోకనాథం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బాలికలకు పరిశుభ్రత ఆరోగ్యం పై అవగాహన



**బద్వేల్ మే 6 (ప్రజా జ్యోతి న్యూస్)** మంగళవారం నాడు బద్వేల్ మండలం తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో పిజిషన్ కాన్సెప్ట మరియు కిషోరి వికాస్ కార్యక్రమంలో ఆరోగ్య విద్య ద్వారా ఆరోగ్య కార్యక్రమం పై కిషోరి బాలికలకు ఆరోగ్యం పై ఆవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుక్టర్ బి.వెంగయ్య మాట్లాడుతూ కిషోరీ బాలికలు 10 నుండి 19 సంవత్సరాల బాలికలు వారి వ్యక్తిగత పరిశుభ్రత పైన, లింగ నిర్ధారణ పైన భేటీ బచావో బేటి పడావో పి. సి. పి. ఎన్ డి టీ యాక్ట్ మొదలగు ప్రోగ్రాం పైన అవగాహన కల్పించారు. అదేవిధంగా ఫ్యామిలీ పొజిషన్ కాన్సెప్ట్ లో భాగంగా ప్రతి గర్భిణీ స్త్రీలు బాలింతలు సంక్రమణ వ్యాధులకు సరైన సమయంలో సరైన వైద్యము ఉపయోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. శ్రీరాములయ్య, 104 సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు గీత, గంగాదేవి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బి.యస్.ఎన్.ఎల్.అడ్వైజరీ కమిటీలో దళిత మహిళకు చోటు

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలిపిన సునీత**



**మే 6,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** బి.యస్.ఎన్.ఎల్.అడ్వైజరీ కమిటీలో దళిత మహిళ సునీతకు చోటు దక్కింది. తన భర్త.., టీడీపీ నాయకుడు సౌందర్య రాజు సహకారంతో సామాజిక కార్యక్రమాలతో పాటు తెలుగు దేశం పార్టీ బలోపేతానికి అందించిన సేవలను గుర్తించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., సునీతకు టీ.ఏ.సీ.అడ్వైజరీ కమిటీలో పనిచేసే అవకాశం కల్పించాలని కోరుతూ.., కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు లేఖ రాశారు. స్పందన కేంద్ర సమాచార, సాంకేతిక శాఖా మంత్రి జ్యోతిరాధిత్య సింథియా.. ఆమెకు బి.యస్.ఎన్.ఎల్.అడ్వైజరీ కమిటీ సభ్యురాలిగా పని చేసే అవకాశం కల్పిస్తూ .. ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సహకరించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావును మంగళ వారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన సునీత..,పుష్పగుచ్చాన్ని అందించి.., ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సుందరయ్య ఆశయ సాధనకు ఉద్యమించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్






**బద్వేల్ మే 6 (ప్రజా జ్యోతి న్యూస్) :** మంగళవారం నాడు బద్వేలు పట్టణ స్థానిక సిపిఎం కార్యాలయంలో కామ్రేడ్ ఏం.చిన్ని అధ్యక్షతన సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... అమెరికా అధ్యక్షులుగా ట్రంప్ ఎన్నికయ్యాక ఐక్యరాజ్యసమితికి తమ వాటా నిధులు ఇవ్వకుండా నిరాకరిస్తూ, నిర్వీర్యం చేస్తున్నారని, అంతర్జాతీయ శాంతి పరిరక్షణ విఫలం చేయడానికి కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కొలంబియా, మెక్సికో, బ్రెజిల్, శ్రీలంక, ఉరుగ్వే దేశాలలో అభ్యుదయ శక్తులు ఎన్నికల్లో గెలిచి, అధికారం చేపట్టారని ప్రజారంజకంగా పరిపాలిస్తున్నారని వారు గుర్తు చేశారు. పార్లమెంటులో మొదటి ప్రతిపక్ష నాయకుడుగా పనిచేసిన కమ్యూనిస్టు నాయకుడని, సిపిఎం తొలి ప్రధాన కార్యదర్శిగా మే 19వ తేదీన పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభలను దేశవ్యాప్తంగా సిపిఎం ఘనంగా నిర్వహిస్తోందని, జిల్లాలో ప్రతి మండలంలో సుందరయ్య వర్ధంతి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నేడు దేశంలో మోడీ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విచారణ వ్యవస్థలైన ఈడి, ఐటి, సిబిఐ సంస్థలను తమ రేసు కుక్కలుగా ప్రతిపక్ష పార్టీలపైన, తిరగబడ్డ మిత్రపక్షాలపైన ఉసిగొల్పి వారిని ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసి, మానసికంగా లొంగ తీసుకుంటున్నారని ఇది అప్రజా స్వామీకమైన చర్యలు అన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై అర్బన్ నక్సలైట్స్ అని ముద్ర వేసి తప్పుడు , నిరాధారమైన కేసులు పెట్టి హింసిస్తున్నారని అన్నారు. ప్రశ్నించే వారే లేకుండా చేసుకుంటున్నారని, ప్రజాస్వామ్య వ్యవస్థలో బలమైన ప్రతిపక్షం ఉండాలని తెలిపారు. బిజెపి హిందుత్వమత నియంత్రిత్వ నియో ఫాసిస్టు పరిపాలనగా కొనసాగుతోందని అన్నారు. బిజెపి రాజకీయాలు దేశ సమైక్యత సమగ్రతలకు, ప్రజల ఐక్యతకు ముప్పు తెచ్చి పెట్టే విధంగా ఉన్నాయని, బిజెపిని ప్రజలు నుండి వేరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని ప్రజాస్వామ్య , లౌకిక, కమ్యూనిస్టు కార్యకర్తలపై బాధ్యత ఉందన్నారు. రాష్ట్రంలో టిడిపి, జనసేన, వైకాపా లు బిజెపి చేతిలో కీలుబొమ్మలుగా మారాయని, కేంద్రంలోని మోడీ నాయకత్వంలో అధికారంలో ఉన్న బిజెపి, ఎన్డీఏ కూటమి కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలు చేస్తున్నాయని, రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ సవరణ చట్టం తెచ్చినా ప్రశ్నించడం మానేశారన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని కి నిధులు ఇవ్వకపోయినా, పోలవరం జాతీయ ప్రాజెక్టుగా నిర్మించకపోయినా, కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేయకపోయినా, రాష్ట్ర విభజన చట్టం లోని ప్రత్యేక హోదా లేదన్నా పల్లెంతా మాట కూడా ప్రశ్నించలేని పరిస్థితుల్లో టిడిపి, జనసేన, వైసీపీ లు ఉన్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం బద్వేలు పట్టణ కార్యదర్శి కే.శ్రీనివాసులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పఠాన్ చాంద్ బాషా, సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ సభ్యులు మోక్షమ్మ, కైరున్ బి, బాబు, శివ, అనంతమ్మ , శాఖా కార్యదర్శులు బాలమ్మ, మూరా ప్రసాద్, పి.సీ. కొండయ్య, మస్తాన్ బి, మరియు సిపిఎం సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్‌లోన్లు అర్హులైన వారికి చుక్కెదురు

సమస్య పరిష్కరించేంత వరకు పోరాడుతాం...
ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి.లింగమయ్య పిలుపు




గుంతకల్లు మే 6 (ప్రజా జ్యోతి): బీసీ కార్పొరేషన్ లోన్లు అర్హులైన వారికి నిరాశకు గురయ్యార ని,వారి సమస్య పరిష్కరం చేంత వరకు నూతన కమిటీ పోరాడాలని ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య పిలుపునిచ్చా రు.మంగళవారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య గుంటకల్లు రూరల్ మండలం సమావేశాన్ని నిర్వహించారు. నిమా ఎఈ సమావేశానికి రఘు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య, గుంతకల్లు నియోజక వర్గం సిపిఐ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్,గోపీనాథ్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు చేతి వృత్తిదారు ల పట్ల దారుణంగా వ్యవహరిస్తున్నాయని శ్రమ జీవులను కష్టజీవులను చూస్తే అర్థమవుతుందన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీ ల అందరికీ రుణాలు ఇస్తామ ని బీసీలను దారుణంగా మోసం చేశారన్నారు.ఆ లోన్లు అధికార పార్టీ జోక్యంతో ఉన్న వాళ్లకు మాత్రమే కేటాయించా రన్నారు.ఎవరైతే అర్హులు అప్లై చేసుకునే వాళ్ళందరికీ లోన్లు రాకపోవడంతో నిరాశకు గురయ్యారన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా రజక, నాయి బ్రాహ్మణ,కుమ్మరి, వడ్రంగి,గీత కార్మికుల చేనేత కార్మికులు,మత్య్స కార్మికు లు,మేదర్లు రకరకాల వృత్తులు ఆధారపడి ఉన్నారన్నారు.ఆన్లైన్ చేసుకునే వారందరికీ నిరాశ మిగిలిందన్నారు.ఇప్పటికైన ప్రభుత్వాలు గమనించకపోతే కలగర్భంలో కలిసిపోతార న్నారు.గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్లకు నిధులు ఇవ్వక ఈ వర్గాల ప్రజల్ని అప్పుడు మోసం చేశారన్నారు.ఇప్పుడు ఈ ప్రభుత్వం నిధులు ఇచ్చి ప్రజల్ని మోసం చేస్తున్నార న్నారు చేతి వృత్తిదారులను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు పోరాడాలన్నారు. అనంతరం గుంతకల్లు మార్కెట్ యార్డులో రూరల్ మండలంలో చేతివృత్తుదా రుల సమైక్య నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులు పి. రాము రాయల్,అధ్యక్షులుగా కె.గంగాధర్,ప్రధాన కార్యదర్శి గా ఎం.గురు స్వామి,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆదినారాయణ మూర్తి,ఉపాధ్యక్షులుగా సుధాకర్,గోపాల్,రామాంజనే యులు, చింతకుంట ఈరన్న, సహాయ కార్యదర్శులుగా సంగమేష్, సురేంద్ర,కమిటీ సభ్యులుగా 21 మంది సభ్యులు. సంగమేశ్వర్, గంగాధర్, సుధాకర్, ఈరన్న ,ఆదినారాయణ, రాముడు, వేణుగోపాల్, రామ్మోహన్, రాంబాబు, రాము, ఆమేష్, గోపాలకృష్ణ, వెంకటేష్, తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

# నవ్యాంధ్ర టైలర్స్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బాట్నాపాడు రామాంజనేయులు నియామకం



**గుంతకల్లు మే 6 (ప్రజా జ్యోతి):** కర్నూలు జిల్లాలోని పత్తికొండలో సోమవారం నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర టైలర్స్ అసోసియేషన్ నూతన కమిటీ కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వి. వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకోవ డం జరిగింది.గుంతకల్లు కు పట్టణంలోని నాలుగో వార్డ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ కు చెందిన బాట్నాపా డు రామాంజనేయులు ని నవ్యాంధ్ర టైలర్స్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షులు నియమించడం జరిగింది.ఈ సందర్భంగా భట్నాపాడు రామాంజనేయులు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ బాధ్యత రావడానికి సహకరించిన రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మల్లాపురం నాగిరెడ్డికి,రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి కి, ప్రధాన కార్యదర్శి అతికిని శెట్టి సత్యనారాయణ ఇకి, కోశాధికారి బియ్యపు సత్యనారాయణ కి, అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా కి, మరియు రాష్ట్ర, జిల్లా నాయకులకు సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ నా బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తెలియజేశా రు.ఈ సందర్భంగా బట్నపాడు రామాంజనేయ లకు పలువురు టైలర్స్ మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నగర్ వాసులు అభినందిస్తూ ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మామిడి ఎగుమతి కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు...





**మే 6,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** రాష్ట్ర ఆరోగ్య వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సి.ఎస్ %c% జోనల్ ఇన్చార్జ్ ఆఫీసర్ ఎం.టి కృష్ణ బాబు,కమీషనర్ ఆఫ్ ఫామిలీ వీర పాండ్యన్ తో కలిసి తిరువానూరు మార్కెట్ యార్డు లోని మామిడి ఎగుమతి కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తనిఖీ చేశారు.వేపర్ హీట్ ట్రీట్మెంట్ ద్వారా మామిడికాయల క్లీనింగ్, కూలింగ్, గ్రేడింగ్, ప్యాకింగ్ చేసే విధానాన్ని జిల్లా ఉద్యాన శాఖ అధికారిని అడిగి తెలుసుకొన్నారు. ప్యాక్ హౌస్ విధానం, పనితీరు గురించి, ఏ దేశాలకు ఎగుమతి చేస్తున్న విషయాలను ప్యాక్ హౌస్ ఇంచార్జ్ విద్యాసాగర్ చీఫ్ సెక్రటరీకి తెలియజేయడం జరిగింది. వేపర్ హీట్ ట్రీట్మెంట్ ప్రాసెసింగ్ తర్వాత మామిడికాయలను నెదర్లాండ్, జర్మనీ, యూకే, న్యూజిలాండ్, సౌత్ కొరియా, ఇటలీ, జపాన్, సింగపూర్ తదితర దేశాలకు ఎగుమతి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కి తెలిపారు. ఒక రోజుకు 10 టన్నులు మామిడి కాయలు ఎగుమతి చేయడం జరుగుతుందని తెలియజేశారు. 5,6 సంవత్సరాల లో మామిడికాయలు ఎన్ని ఎగుమతి అయినాయి, ఏ ఏ నిధులతో ప్యాక్ హౌసింగ్ నిర్మాణం చేపట్టడం వంటి వివరాలను ఉద్యాన శాఖ అధికారులని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, ఆర్ డి ఓ రామ్మోహన్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరమిరెడ్డి జిల్లా నీటి సేద్య అధికారి సతీష్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బాలకృష్ణ నాయక్, డిసిహెచ్ ఆనందమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణ పురోగతిపై ఎంపీ గురుమూర్తి సమీక్ష

త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచన





**మే 6,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతి రైల్వే గేట్ల వద్ద ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి గత ప్రభుత్వ హయాంలో కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో రూ.12.23 కోట్లతో పట్టణంలోని ప్రధాన ప్రాంతాలయిన హీరో హోండా షోరూం వద్ద ఎల్.సి-107, రైల్వే సి.ఆర్.ఎస్ వద్ద ఉన్న ఎల్.సి-109 అండర్ బ్రిడ్జిల నిర్మాణానికి అంగీకారం తెలుపుతూ అప్పట్లోనే ఉత్తర్వులు జారీ అయ్యాయి. విధానపరమైన అనుమతులు పూర్తి కావడంతో ఎట్టకేలకు పనులు మొదలయ్యాయి. ఇదిలా ఉండగా తిరుపతి ఎంపీ డా. మద్దిల గురుమూర్తి సోమవారం పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని, వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థ పటిష్టంగా ఉండేలా చూడాలని రైల్వే ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. వీలైనంత త్వరగా బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రైల్వే లైన్ కి ఇరువైపులా పట్టణం విస్తరించి ఉండటంతో రైల్వే గేట్ల సమీపంలో వాహన చోదకుల ట్రాఫిక్ కష్టాలు వర్ణనాతీతమనీ ఆయన అన్నారు. అండర్ బ్రిడ్జి నిర్మాణంతో తిరుపతి ట్రాఫిక్ సమస్యలకు త్వరలో పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఇంజనీరింగ్ విభాగం అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ ఉద్యోగుల కు అభినందన సభ :



**శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర** 06.05.2025 శృంగవరపుకోట ఆర్టీసీ డిపో లో స్థానిక డిపో మేనేజర్ శ్రీ కె. రమేష్ గారి ఆధ్వర్యంలో ఆదర్శ ఉద్యోగులకు అభినందన సభ ఏర్పాటు చేసినారు. ఈ సభ లో మార్చి మరియు ఏప్రిల్ 2025 కాలం లో ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందించి, ఫిర్యాదు లు లేకుండా సంస్థ కు మంచి ఆదాయం తెచ్చి అత్యధిక హాజరు కలిగిన కండక్టర్లు 1) శ్రీ జి. వి. రమణ 2) శ్రీమతి కె. అప్పయ్యమ్మ 3) జె. దేముడు 4) ఎల్. జె. నాదం 5) బి. నిర్మల గారితో పాటు మంచి డ్రైవింగ్ నైపుణ్యం కలిగి అధిక ఇంధన పొదుపు చేసిన డ్రైవర్లు శ్రీయుతులు 1) పి. ఎస్. నాయుడు 2) బి. ఎస్. రాజు 3) ఎల్. అప్పారావు 5) ఓ. బి. రాజు గార్లను నగదు బహుమతి తో పాటు ప్రశంసాపత్రాలు అందించారు. డిపో మేనేజర్ శ్రీ కె. రమేష్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో ట్రాఫిక్, ఆఫీస్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలి అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం...



**మే 6,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో తొట్టంబేడు మండలానికి సంబంధించిన అధికారులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే స్పందించాలని అధికారులకు సూచించారు. అధికారుల దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఆయన హెచ్చరించారు. పెండింగ్లో ఉన్న సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని, పరిష్కారంలో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో పాటు టిడిపి నాయకులు మునిరాజా నాయుడు, చలపతి నాయుడు, భాస్కర్ నాయుడు, చంద్ర రెడ్డి కూడా పాల్గొన్నారు..

## రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిఆర్ఎం కు సిఐటియు వినతి



గుంతకల్లు మే 6 (ప్రజాజ్యోతి): రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (అనుబంధం) సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఉపాధి కాపాడాల ని, రైల్వే కార్మికులు రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని గుంతకల్లు రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా కి సమ్మె నోటీస్ మరియు పలు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం సిఐటియు ఆధ్వర్యం లో ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ సిఐటియు యూనియన్ నాయకులు మురళి, ఎస్సయం భాష, తిమ్మప్ప,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ల పేరుతో కోట్లలో కుంభకోణం

**157 కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టేందుకు కూటమి నేతలు**
**మహిళలను నాటి ప్రభుత్వం తల ఎత్తుకునేలా చేసింది**
**నేడు మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణలో భారీ దోపిడీ**
**చంద్రబాబు పాలన ప్రగల్బాలు పలకడానికే పరిమితం**
**జిల్లా వైకాపా ప్రతినిధి కోట గోవింద రావు**



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** అధికారం చేపట్టిన నాటి నుండి అవినీతి రాజకీయాలు చేస్తున్న కూటమి ప్రభుత్వం నేడు మహిళల ఆర్థిక సాధికారతకు ఉపయోగపడే కుట్టు మిషన్ల స్కీం లో భారీ కుంభకోణానికి తెరలేపిందని శ్రీకాకుళం జిల్లా వైకాపా అధికార ప్రతినిధి కోట గోవింద రావు ఆరోపించారు. ఆమదాలవలస పరిధిలో తన కార్యాలయం వద్ద ఆయన పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్టు మిషన్ల శిక్షణ పేరిట కూటమి ప్రభుత్వం 230 కోట్లు కుంభకోణానికి పాల్పడిందని ఆరోపించారు. లక్ష మంది లబ్ధిదారులకు చెల్లించిన మొత్తం కేవలం రూ. 73 కోట్లు మాత్రమే అవుతుందని , టెండర్లు రూ. 230 కొట్లుకు ఎలా ఆహ్వానించారని ప్రశ్నించారు. కేవలం కుట్టుమిషన్లు ,శిక్షణ పేరిట రూ. 157 కోట్ల ప్రజాధనాన్ని కూటమి నేతలు స్వాహా చేస్తున్నారన్నారు.ఇటువంటి కుంభకోణాలతో ప్రజాధనాన్ని స్వాహా చేయడమే కాకుండా బీసీ ల పక్షపాతి చంద్రబాబు అని ప్రగల్భాలు పలకడం హాస్యాస్పదం గా ఉందన్నారు. తక్కువ టెండర్లు వేసిన వారికి కాకుండా ముడుపులు ఇచ్చిన కంపెనీలకు కుట్టు మిషన్ కాంట్రాక్ట్ అప్పగించి సొమ్ము పోగు చేసుకునేందుకు కూటమి నాయకులు సిద్ధమయ్యారన్నారు. బీసీ లు కేవలం కుల వృత్తులకే పరిమితమై స్తోమత లేని వర్గాలుగా చేయడమే చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. సీఎం చంద్రబాబు కు బీసీ లు అంటే ప్రేమ ఉంటే గత వైసిపి ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలను ఎందుకు కొనసాగించడం లేదని ప్రశ్నించారు. వైసిపి హయంలో గడిచిన ఐదేళ్ల పాలనలో బీసీ లకు అన్ని విధాలుగా న్యాయం జరిగిందన్నారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో అప్పులు ఉన్నా సరే అధికారం లోకి రాగానే ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని నెరవేరుస్తామని కల్లబొల్లి మాటలు పలికిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక అప్పులు పేరుతో సంపద సృష్టించిన తరువాతనే సంక్షేమ పథకాలు అని చెప్పడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. నాడు జగన్మోహన్ రెడ్డి కరోనా వంటి కష్ట సమయంలో కూడా ప్రజలను ఆదుకోవడం లోనూ ముందంజలో ఉన్నారని , మేనిఫెస్టో లో పొందుపరిచినవి కాకుండా చెప్పని హామీలను ఎన్నో అమలు చేసి చూపించారని తెలిపారు. అధికారం చేపట్టిన 10 నెలల్లోనే కూటమి ప్రభుత్వం నచ్చినట్లు అప్పులు చేస్తున్నా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయకపోవడం కూటమి అసమర్ధతకు నిదర్శనం అన్నారు. సామాజిక ఫించన్లు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని గొప్పలు చెప్పుకున్న కూటమి నాయకులు అధికారం చేపట్టిన నాటి నుండి కొత్త ఫించన్లు మంజూరు చేయకపోగా వితంతువులకు మొండి చెయ్యి చూపించడం దుర్గార్గపు చర్య అన్నారు. భర్త ఫించన్ పొందుతూ మరణిస్తేనే భార్యకు ఫించన్ వర్తిస్తుందని అని చెప్పడం అన్యాయమన్నారు. స్పౌజ్ కోటాతో పాటు అర్హులైన ప్రతీ ఒక్క వితంతువులకు ఫించన్ మంజూరు చేయాలన్నారు. రైతు భాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనలో ప్రతీ ఒక్క రైతుకు అండగా నిలబడ్డారని విత్తనం నుండి పంట విక్రయం వరకు రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వైసిపి హయంలో రైతన్నల ఇంట సిరులు పండేవని , ఆర్బీకే లు రైతన్నలతో కళా కాలలాడేవన్నారు. కానీ ప్రస్తుత కూటమి పాలనలో రైతన్నలు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. రైతులకు ఇస్తామన్న రూ. 20 వేల పెట్టుబడి సాయం అందక , తగిన విత్తనాలు ,ఎరువులు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అవినీతి చర్యలు మానుకొని రాష్ట్ర అభివృద్ధి , ప్రజా సంక్షేమం పై దృష్టి సారించాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సర్పంచులు , ఎంపిటిసిలు , , కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎమ్.ఎస్.ఎం.ఈ షాపింగ్ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన






**మే 6,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి వద్ద ఏపీ ఎం ఎస్ ఎం ఈ భూమిలో షాపింగ్ కాంప్లెక్స్ కు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపీఐఐసీ భూములలో 12 కోట్ల 72 లక్షల రూపాయలతో కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. దీని ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం లభిస్తాయని ఆయన తెలిపారు. మహిళ సాధికారకే లక్ష్యంగా ప్రభుత్వం మహిళలని ఆదుకుంటుందని ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తిలోని కలంకారి కళాకారులకు కొయ్యబొమ్మల చేసే కళాకారులకు ఈ షాప్ కింగ్ కాంప్లెక్స్ నందు గదులను కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు,గత ప్రభుత్వం ఏపీఐఐసీ భూములను దుర్వినియోగం చేసిందని, వైసిపి కార్యకర్తలకు అప్పజెప్పిందని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేదల పక్షాన నిలబడుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, డిప్యూటీ జోనల్ మేనేజర్ నాగ మల్లయ్య టిడిపి నాయకులు విజయ్ కుమార్, చెంచయ్య నాయుడు,బొల్లినేని జగన్నాథం నాయుడు, సర్పంచ్ నర్రా భార్గవి, నర్రా మోహన్ నాయుడు, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అధికారులు మామూళ్ల మత్తులో పర్యావరణానికి గొడ్డలి వేటు







**ప్రజా జ్యోతి రిపోర్టర్ అనంతపురం :** గుంతకల్లు నియోజక వర్గం పామిడి మండలం కోనేపల్లి గ్రామ సరిహద్దుల్లో కొందరు వ్యక్తులు ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పచ్చని చెట్లను నరికి నల్ల బొగ్గును తయారు చేసుకుని సొమ్ము చేసుకుంటున్నారు మహారాష్ట్రకు చెందినటువంటి కొందరు వ్యక్తులు సొమ్ము చేసుకోవడం కోసం మన రాష్ట్రంలో వర్షాలు సకాలంలో పడక సరైన పంట దిగుబడి లేక కరువు జిల్లాగా పిలవబడే అనంతపురం జిల్లాలో ఇతర రాష్ట్రాల వారు కుబేరులు కావడం కోసం పచ్చని చెట్లను నరికి సొమ్ము చేసుకోవడం కోసం పర్యావరణాన్ని దెబ్బతీయడం ఎంతవరకు సమంజసం ఇంత జరుగుతున్నప్పటికీ ఎన్నో సంవత్సరాల తరబడి జరుగుతున్న ఈ వ్యవహారం ఉన్నతాధికారుల కంటపడలేదంటారా లేదా ఇదంతా అధికారుల కనుసందుల్లోనే జరుగుతోందా అని పామిడి మండల ప్రజల ఆశ్చర్యానికి గురవుతున్నారు మన రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురువక సరైన పంట దిగుబడి లేక సరిపడా ఉపాధి లేక ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్న ఎంతోమంది రైతులు ఆత్మహత్యలకు గురవుతున్న విషయాన్ని ఉన్నతాధికారులు పరిగణలోకి తీసుకొని ఇలా పర్యావరణానికి చీడపురుగులుగా మారినటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని పర్యావరణానికి కాస్తో కూస్తో రక్షణ కల్పిస్తారని వీటన్నిటిపై దృష్టి సాధిస్తారని పామిడి పట్టణ ప్రజలు కోరడమైనది

## ఘనంగా జరిగిన బొజ్జల గోపాల కృష్ణారెడ్డి వర్ధంతి...



**మే 6,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** టిడిపికి చెందిన దివంగత మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి మూడవ వర్ధంతి మంగళవారం శ్రీకాళహస్తిలో ఘనంగా జరిగింది. ఆయన స్వగ్రామమైన శ్రీకాళహస్తి మండలం ఊరందూరు లోని సమాధికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడైన స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఆయన మృతికి నివాళులర్పించారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గోపాలకృష్ణారెడ్డి చిత్ర పటానికి పూజలు చేసి సంతాపం తెలిపారు. ఆయన చేసిన సేవలను నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు చంద్రశేఖర్, విజయ్ కుమార్ నాయుడు, కంట రమేష్, వెంకటేశ్వర్లు నాయుడు, షా కిర్ ఆలీ, చెంచయ్య నాయుడు, కోలా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు...

## గంగ జాతర ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య...





**మే 6,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తాతయ్య గుంట గంగమ్మ జాతర సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం వివిధ శాఖల అధికారులతో కలసి పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లు, ఆలయంలో భక్తుల దర్శనానికి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చే మార్గంలో ఇబ్బందులు కలగకుండా మార్కింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని మార్గాల్లో తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పొంగళ్ళు పెట్టే ప్రాంతాల్లో అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని అన్నారు. భక్తులకు త్రాగునీరు అందేలా పలు చోట్ల కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. జాతర సమయంలో భక్తులు సమన్వయంతో వ్యవహరించాలని, వృద్ధులు, పిల్లలు పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని భక్తులకు సూచించారు. ఆలయంలో ప్రదక్షిణలు చేసే సమయంలో, దర్శనానికి వెళ్ళే మార్గంలో ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. కమిషనర్ వెంట డి ఎస్పీ భక్తవత్సలం, సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, ఈ.ఈ.లు తులసి కుమార్, రవీంద్ర, ఆలయ ఈ.ఓ. జయకుమార్, డీసీపీ మహాపాత్ర , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక తిరుపతి టౌన్ డివిజన్ విన్నకోటి చంద్ర శేఖర్ రావ్



**మే 6,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** పాత తిరుచానూరు రోడ్డు తిరుపతి ఆపరేషన్ టౌన్ డివిజన్ కార్యాలయ ఆవరణ లో ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమమును మంగళవారం నిర్వహించారు. ఆపరేషన్ టౌన్ డివిజన్ ఏపి.ఎస్పిడి.సియల్ ఈ.ఈ. విన్నకోటి చంద్ర శేఖర్ రావ్ అధ్వర్యలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యుత్ చైర్ పర్సన్ శ్రీనివాస ఆంజనేయ మూర్తి , రిటైర్డ్ జడ్జి ఆర్థిక సభ్యులు కె. రామ మోహన్ రావు, సాంకేతిక సభ్యులు ఎస్.ఎల్. అంజనీ కుమార్ లు విచ్చేసిన వినియోగదా రుల సమస్యలను ఈ.ఈ తో పాటు కలిసి వారు స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో వచ్చిన వినతులు వారు పరిశీలించి తక్షణమే అధికారులు ద్వారా సమస్యలను పరిష్కరిస్తామని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో టౌన్ డివిజన్ విద్యుత్ ఈ.ఈ. వి. చంద్ర శేఖర్ రావ్ తో పాటు తిరుపతి టౌన్ డివిజన్ పరిధిలోని సబ్ డివిజన్ ఏడి.లు టౌన్ -1, టౌన్ -2 , టౌన్-3, రేణిగుంట మరియు తిరుపతి టౌన్ డివిజన్ సెక్షన్ పరిధిలోని సేక్షన్ల ఏ.ఈ. లు , ఉద్యోగులు , సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు....

## గురువుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**ప్రజా జ్యోతి తుగ్గలి** మనిషిని మనిషిగా మార్చే మహనీయుడు మనిషి మృగం కాకుండా చూసే మహానుభావుడు మనలో జ్ఞానాన్ని సృష్టించే బ్రహ్మ మనలో విజ్ఞానాన్ని వికసింప చేసే విష్ణువు మనలో అజ్ఞానాన్ని మసి చేసే మహేశ్వరుడు త్రిమూర్తుల కలయికతో ప్రత్యక్షంగా కనిపించే దేవుడు గురువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుగ్గలి మండల కేం ద్రమైన తుగ్గలి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 బ్యాచ్‌కి చెందిన పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు తలపించే విధంగా జరిగింది. పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి గత స్మృతులను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరునొకరు ఆలింగనం చేసుకుని, ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా ఉత్సాహంగా, ఉల్లాసంగా స్కూలు గ్రౌండ్‌లో కాలం గడిపారు. పదో తరగతి పాసై 22 సంవత్సరాలు గడవడంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని, విద్యార్థులంతా ఇలా కలుసుకోవడం వల్ల స్నేహాలు బలపడతాయని తెలిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులంతా కలిసి మెమొంటోలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆనాటి ఉపాధ్యాయులు రామయ్య, ఉస్మాన్ భాష, ఓబులేసు, శ్రీనివాసులు, కరుణ కుమారి, ప్రమీలమ్మ, తదితర ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము విద్యాబుద్ధులు నేర్పిన చిన్నారులు తమను గుర్తించుకుని ఈ కార్యక్రమానికి ఆహ్వానించి సత్కరించడం మరపురానిదని అన్నారు. ఏ హోదాలో ఉన్నారో ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. కొందరు ప్రభుత్వ ఉద్యోగాలలో, మరికొందరు ప్రైవేటు ఉద్యోగాలలో, కొందరు వ్యాపారాలు చేసుకుంటూ, మరికొందరు వ్యవసాయం చేసుకుంటూ ఉన్నామని విద్యార్థులు ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 2002-2003 బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తుంది..,.......

**ఓ. వి.పేట. తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు బుడుమూరు సత్యనారాయణ మాస్టర్**




**ప్రజా జ్యోతి (బూర్జ)** మండలంలోని ఓవి పేట గ్రామంలో స్థానిక ఎగువ కాలనీ దిగువ కాలనీలో సుమారు రెండు కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు బుడుమూరు సత్యనారాయణ మాస్టారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సత్యం మాస్టర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తూ, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీరు వంటి మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెడుతుందని ఆయన అన్నారు, గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యను పరిష్కరిస్తూ కోట్లాది రూపాయలతో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో ఈ గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు ,ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ బొడ్డేపల్లి సూర్యారావు బుడుమూరు వెంకట గోవిందరావు, మురళీధర్, కిల్లి సుధ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ...




**శృంగవరపుకోట, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** శృంగవరపుకోట మండల లో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆదేశాల మేరకు మరిపి విద్యాసాగర్ నేతృత్వంలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ గేదెల తిరుపతి మాట్లాడుతూ కేంద్ర లో మోడీ ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజాధనాన్ని మరియు ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాయడం జరుగుతుందన్నారు. ఈ విషయంపై సంవిధాన్ బచావో అభియాన్ అనే పేరుతో ఈ నిరసనలు, ర్యాలీ లు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు ఈనెల 20వ తారీకు జిల్లాస్థాయిలో ఈ కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి వైయస్ షర్మిల రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు పాల్గొంటారని చెప్పారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఇన్చార్జ్ గేదెల తిరుపతి విజయనగరం జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి హెచ్ నానాజీ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ ఈశ్వరరావు విజయనగరం జిల్లా ఏడు నియోజకవర్గాల ఇన్చార్జులు నాయకులు ,తదితరులు పాల్గొన్నారు

## పిడుగుపాటుకి గుర్రై మహిళకు గాయాలు



**తూ.గో జిల్లా, తాళ్లపూడి ,మండలం మే 6, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం బొర్రా వీరలక్ష్మి ఇంటిపై పిడుగుపడి (వీరలక్ష్మి ఒళ్ళు) 70 శాతం కాలిపోయిందని ఆమెను మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి తరలించారు. కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళి బాధితురాలికి న్యాయం జరిగేలా చూస్తామని తహసీల్దార్ భారతి అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే వి.ఆర్. ఓ. రిపోర్ట్ పై అధికారులకు పంపించడం జరిగిందని అన్నారు. తహసీల్దార్ భారతి, ఏ.ఎస్. ఓ జోడాల వెంకట్ మరియు వి.ఆర్. ఓ లు 8000 రూపాయలు వీరలక్ష్మి కుటుంబానికి అందించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. తహసీల్దార్ భారతి మాట్లాడుతూ డాక్టర్ తో మాట్లాడం జరిగినది అని ఆమె పరిస్తితి అతి తొందరలోనే మెరుగవుతుంది అని చెప్పారని అన్నారు. జోడాల వెంకట్ మాట్లాడుతూ ఆమె ఆరోగ్యం కొరకు మా స్నేహితులు, బంధువులు, మరియు వాట్సాప్ స్టేటస్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు. వీరితో పాటు వి.ఆర్. ఓ. లు ప్రకాష్,సంజీవరావు, ఇబ్రహీం,నాగేశ్వర రావు ఉన్నారు

# ఈనెల 8వ తేది జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

### స్కూటర్ ర్యాలీ నిర్వహించిన సిపిఎం నేతలు.



**మే 6,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** ఈనెల 8 9 10 తేదీలలో సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా జరిగేటటువంటి బహిరంగ సభను జయప్రదం చేయాలని నేడు మంగళవారం ఉదయం 10 నుండి 11:30 గంటల వరకు స్కూటర్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ స్కూటర్ ర్యాలీ పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రారంభమై నాలుగు కాళ్ల మండపం అంబేద్కర్ విగ్రహం రైల్వే స్టేషన్ మీదుగా కారణాల వీధి గాంధీ రోడ్ జ్యోతిరావు పూలే విగ్రహం మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ డీకే స్ట్రీట్ భవాని నగర్ కెటి రోడ్డు మీదుగా యశోద నగర్ లోని సిపిఎం కార్యాలయం చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న సిపిఎం కు భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్వహించుకునేందుకు రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాన్ని తిప్పి కొట్టడం కోసం ఈ సమావేశంలో చర్చించి పోరాటాలను రూపకల్పన చేయబోతున్నామని అన్నారు. ప్రపంచ ప్రతిష్టను అర్జించిన తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తుల సౌకర్యాలను మెరుగుదల నుంచి కాంట్రాక్ట్ కార్మికుల కష్టాల పరిష్కారం వరకు అనేకంశాల మీద నిరంతరం పోరాడుతూ సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి భక్తులు కార్మికులు ఉద్యోగుల పక్షాన తిరుపతి తిరుమల ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఎం తిరుపతికి టీటీడీ నిధులు వినియోగించాలని 30 సంవత్సరాలుగా ప్రజల తరఫున పోరాడుతున్నదని అన్నారు. మానవసేవే మాధవసేవ అన్న నానుడి అనుసరించి ఆధ్యాత్మిక వ్యవహారాలతో పాటు టీటీడీ లాంటి సంస్థలు విద్యా వైద్య సామాజిక అంశాలు జోక్యం చేసుకొని తోడ్పడాలని గత వారసత్వాన్ని కొనసాగించాలని టిటిడి కి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. తిరుపతి కేంద్రంగా మత చిచ్చు రగల్చడానికి ప్రయత్నం చేసిన మతోన్మాద శక్తులను బిజెపి అనుకూల సంస్థలను ఎదుర్కొని టీటీడీ పరిరక్షణ కొరకు పనిచేసింది ప్రజలతో శాంతియుత వాతావరణం కాపాడింది టీటీడీ విద్యా వైద్య సంస్థలో మత ప్రాతిపదికన నియామకరణం వ్యతిరేకించింది సిపిఎం అని అన్నారు. ఈ రాష్ట్ర సమావేశాలకు సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎంఏ బేబీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బి.వి రాఘవులు రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావులు తో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి నాయకులు సమావేశంలో పాల్గొంటున్నారని ఈ సమావేశాలకు వేదికగా తిరుపతి నగరం ప్రాతినిధ్యం ఇస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి సుబ్రమణ్యం కే వేణుగోపాల్ ఎస్ జై చంద్ర సాయి లక్ష్మి మాధవ కృష్ణా పి బుజ్జి పి చిన్న ఎం నరేంద్ర ఆర్ మల్లికార్జునరావు వి ప్రభాకర్ పి రమేష్ ఏ రాధాకృష్ణ ఎన్ డి శ్రీనివాసులు వాసు సుజాతమ్మ నారాయణస్వామి శ్రీరాములు సాయి ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

# నిందితులు శిక్షింపబడుటలో నేర స్థలం నుండి శాస్త్రీయ పద్ధతిలో ఆధారాల సేకరణే క్రియాశీలకం





**విజయనగరం జిల్లా, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** ఫోరెన్సిక్ నిపుణుల ఆధ్వర్యంలో పోలీసు అధికారుల అవగాహనకు ఒక్క రోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం.

భౌతిక ఆధారాలు సేకరణలో శాస్త్రీయ పద్ధతులు అవలంభించాలన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.

నేర స్థలం నుండి ఆధారాలు సేకరణ, ప్యాకింగు చాలా ముఖ్యమన్న ఫోరెన్సిక్ నిపుణులు.

నిందితులపై వివిధ పోలీసు స్టేషన్లలో నమోదవుతున్న కేసుల్లో నిందితులకు శిక్షలు ఖరారు కావాలంటే దర్యాప్తు అధికారులు నేర స్థలంనుండి శాస్త్రీయ పద్ధతిలో ఆధారాలను సేకరించడం, వాటిని పరీక్షల కొరకు ఫోరెన్సిక్ ల్యాబ్ లకు పంపడం చాలా క్రియాశీలకమని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ అన్నారు. ఫోరెన్సిక్ నిపుణుల ఆధ్వర్యంలో జిల్లాలో పని చేస్తున్న దర్యాప్తు అధికారులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని మిమ్స్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముఖ్య అతిధిగా హాజరై, శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.


ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - వివిధ పోలీసు స్టేషనుల్లో నమోదవుతున్న క్రిమినల్ కేసుల్లో నిందితులు శిక్షింపబడాలంటే నేర స్థలం నుండి ఆధారాలు సేకరించడం, వాటిని సక్రమ పద్ధతిలో లేబిలింగు చేయడం, న్యాయ స్థానంలో నిరూపించడం క్రియాశీలకమన్నారు. నేర స్థలం నుండి ఆధారాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించడం, వాటిని ప్యాకింగు చేయడం, పరీక్షల కొరకు సకాలంలో ఫోరెన్సిక్ ల్యాబ్ లకు పంపడం చాలా ముఖ్యమైన వ్యవహారమన్నారు. రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఐపిఎస్ ఆదేశాలతో జిల్లాలో పని చేస్తున్న పోలీసు అధికారులకు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఫోరెన్సిక్ నిపుణుల పర్యవేక్షణలో నిర్వహించామన్నారు. ఈ వర్కుషాపులో ఫోరెన్సిక్ నిపుణులు తెలియజేసిన మెళుకువలను కేసుల దర్యాప్తులో వినియోగించి, న్యాయ స్థానాల్లో నిందితులు శిక్షింపబడే విధంగా కేసులను దర్యాప్తు చేయాలని శిక్షణకు హాజరైన పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. నేర స్థలం నుండి ఆధారాలను సేకరించడంలో ఆధునిక శాస్త్రీయ, సాంకేతిక పద్ధతులను అవలంభించాలన్నారు. నేరానికి పాల్పడిన ప్రతీ నిందితుడు శిక్షింపబడితేనే నేరాలు తగ్గుముఖం పడతాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. నేర స్థలం నుండి ఆధారాలను సేకరించడం, వాటిని ప్యాకింగు చేయడం, సిరాలజీ, ఫోరెన్సిక్ ఫిజిక్స్, డి.ఎన్.ఎ.,

టాక్సికాలజీ, రసాయన, నార్కోటిక్, సైబరు, ఆడియో, వీడియో పరీక్షలకు పంపడంలో మెళుకువలను ఫోరెన్సిక్ నిపుణులు దర్యాప్తు అధికారులకు వివరించారు. నేర స్థలం నుండి రక్త నమూనాలను, సెమన్, వెంట్రుకలు, ఉమ్ము, పాదముద్రలు, వేలిముద్రలు సేకరించడం, మత్తు పదార్థాలు, మానవ అవయవాలు, విష పదార్థాలు, సైబరు నేరాలకు సంబంధించిన కేసుల్లో ఆడియోలు, వీడియోలను, మెమరీ కార్డులు, హార్డ్ డిస్క్ లను భద్రపర్చి, ఫోరెన్సిక్ ల్యాబ్లకు పంపడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, శిక్షణ కార్యక్రమంలో దర్యాప్తు అధికారులకు ఫోరెన్సిక్ నిపుణులు వివరించారు. అదే విధంగా ఫోరెన్సిక్ పరీక్షల్లో నేరం నిరూపించేందుకు అవసరమైన స్పష్టమైన ప్రశ్నలతో లెటర్ ఆఫ్ అడ్వయిజ్ ప్రిపేర్ చేసి పంపాలని ఫోరెన్సిక్ నిపుణులు దర్యాప్తు అధికారులకు సూచించారు. అనంతరం, వర్కు షాపులో పాల్గొన్న ఫోరెన్సిక్ నిపుణులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను బహూకరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డీఎస్పీలు ఎం.శ్రీనివాసరావు, ఎస్.రాఘవులు, మంగళగిరి, విశాఖపట్నం ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నిపుణులు వి.ప్రియాంక, ఎం.సుమాలిక, ప్రశాంతి, పలువురు సిఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# కారు డోర్లో తరలిస్తున్న 23 కిలోల గంజాయి సీజ్ చేసిన పోలీసులు..





**విజయనగరం జిల్లా, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** మంగళపాలెం కూడలి వద్ద వాహన తనిఖీలు చేపట్టి, గంజాయి పట్టుకున్న కొత్తవలస పోలీసులు. చాకచక్యంగా పట్టుకున్న పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్. విజయనగరం జిల్లా కొత్తవలస పోలీసు స్టేషను పరిధిలోని మంగళపాలెం కూడలి వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపట్టి, పక్కా సమాచారంతో 23 కిలోల గంజాయిని, ఒక కారు డోరులో పెట్టి అక్రమ రవాణకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను కొత్తవలస పోలీసులు అరెస్టు చేసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే.. కొత్తవలస పోలీసులకు వచ్చిన ఖచ్చితమైన సమాచారంతో కొత్తవలస సిఐ షణ్ముఖరావు ఆధ్వర్యంలో ఎస్ఐ మన్మధరావు పోలీసు సిబ్బంది మే 5న మంగళపాలెం కూడలి వద్ద వాహన తనిఖీలు చేపట్టగా, కొత్తవలస వైపు నుండి విశాఖపట్నం వైపు ఒక వ్యక్తి ఎపి 39 ఏఈ 7502 నెంబరు పల్సర్ మోటారు సైకిల్ పై వస్తూ పోలీసులను వాహన తనిఖీలు చేస్తుండగా మోటారు సైకిల్ వదిలి అక్కడ నుండి పరారైనట్లు, ఆ వెనుకనే వస్తున్న ఒక స్విఫ్ట్ డిజైర్ ఎపి 39 ఎఫ్ పి 9061 నెంబరు గల కారు 50 అడుగుల దూరంలో డ్రైవరు పోలీసులను చూసి వెనక్కి త్రిప్పే ప్రయత్నం చేయగా వెంటనే ఎస్సై మన్మధరావు తన సిబ్బందితో సదరు కారును స్వాధీనం చేసుకొని, కారు డ్రైవరుతో పాటు మరోక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారన్నారు. కారును క్షుణ్ణంగా పరిశీలించగా కారు యొక్క డోరులో 23 కేజీల బరువుగల 48 గంజాయి ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారన్నారు. పట్టుబడిన ఇద్దరు నిందితులను విచారణ చేయగా ఒరిస్సా నుండి హైదరాబాద్కు తరలించేందుకు గంజాయిని కొనుగోలు చేసి, ఎవ్వరికీ అనుమానం రాకుండా కారు యొక్క డోరులో గంజాయి ప్యాకెట్లు పెట్టి, హైదరాబాదు తరలిస్తుండగా పట్టుబడ్డారన్నారు. నిందితులు రేగిడి సమీపంలోని పెద్దచర్ల గ్రామానికి చెందిన ఎ-1 పి.జనార్ధనరావు, ఎ-2 పి.రాంబాబులు గా గుర్తించామని జిల్లా ఎస్పీ తెలిపారు. నిందితుల వద్ద నుండి 23 కిలోల గంజాయి, స్విఫ్ట్ డిజైర్ కారు, ఒక పల్సర్ బైక్ను రెవిన్యూ అధికారుల సమక్షంలో సీజ్ చేసి, కేసు నమోదు చేసి ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండుకు తరలించారని జిల్లా ఎస్పీ తెలిపారు. పట్టుబడిన 23 కిలోల గంజాయి విలువ రూ. 2లక్షలు ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. విచారణలో ఈ కేసులో గంజాయి అక్రమ రవాణాకు బైక్పై పైలట్గా వ్యవహరించి పరారైన వ్యక్తికి సంబంధం ఉన్నట్లుగా గుర్తించామని, అతన్ని కూడా త్వరలో అరెస్టు చేస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. గంజాయి అక్రమ రవాణ నియంత్రణకు జిల్లాలో ఏర్పాటు చేసిన ఐదు చెక్ పోస్టులు మరియు ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో ఎప్పటికప్పుడు నిరంతరం డైనమిక్ వాహన తనిఖీలు చేపడుతున్న కారణంగా ఇటీవల గంజాయి పట్టుకోగలుగు తున్నామన్నారు. గంజాయి పట్టుకోవడంలో సమర్ధవంతంగా పని చేసిన కొత్తవలస సిఐ షణ్ముఖరావు, ఎస్సై మన్మధరావు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

# రాష్ట్రంలోని గృహ వినియోగదారులు కరెంటు చార్జీల భారం మోయలేకపోతున్నారు

కూటమి ప్రభుత్వం కరెంటు చార్జీలు భారీగా పెంచడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు

నందిగామ వైసిపి నాయకులు



**నందిగామ, మే 06 – ప్రజాజ్యోతి** నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ఆదేశాలమేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పెంచిన విధ్యుత్ చార్జీలు తగ్గించాలని నందిగామ విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వేలాది రూపాయలు కరెంటు బిల్లులు కట్టలేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు.కరెంటు చార్జీలు తగ్గిస్తామని, ట్రూ అప్ చార్జీలు ఎత్తివేస్తామని, అవసరమైతే వినియోగదారులే కరెంటు ఉత్పత్తి చేసుకుని అమ్ముకునేలా చేస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు గారు,కూటమి పార్టీల నేతలు హామీలు ఇచ్చారు. కానీ, అధికారంలోకి రాగానే కరెంటు చార్జీలు భారీగా పెంచి పేదల నడ్డి విరిచే నిర్ణయాలు తీసుకున్నారాని పేర్కొన్నారు.ప్రతి నెలా దాదాపు రూ.600 కరెంటు బిల్లు వచ్చే సాధారణ కుటుంబానికి కూడా కనీసంగా రూ.200కు పైగా అదనంగా బిల్లు వస్తూ దాదాపు రూ.800కు పైగా కట్టాల్సి వస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు కరెంటు బిల్లులంటేనే భయపడిపోతున్నారు. దాదాపు 35 శాతానికి పైగా అదనపు భారం పడుతుండడంతో వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అదాని కంపెనీతో పొత్తు పెట్టుకుని విద్యుత్తు ట్రూ అప్ ఛార్జీల పేరిట రూ. 16,800కోట్లు భారాలు ప్రజలపై వేశారు. తక్షణమే విద్యుత్తు ట్రూ ఆప్ చార్జీల భారాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు 200 యూనిట్లలోపు కరెంటు వాడుకున్నందుకు గతంలో బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉండేది. కాదు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వ పాలనలో పరిస్థితి మారిపోయింది. 200 యూనిట్లలోపు వాడుకున్నా సరే.. వేలాది రూపాయలు బిల్లులు చెల్లించాలంటూ నోటీసులు ఇస్తున్నారు. బిల్లులు కట్టని వారి ఇళ్లకు వెళ్లి కరెంటు మీటర్లు తొలగిస్తున్నారు. తక్షణమే ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత కరెంటును పునరుద్దరించాలని డిమాండ్ చేశారు.

వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ డిమాండ్స్:

1.తక్షణమే గృహ వినియోగదారులపై మోపిన కోట్లాది రూపాయల చార్జీల బాదుడును వెనక్కి తీసుకోవాలి...

2.ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా చార్జీల విధ్యుత్ పెంపును నిలిపేయాలి...

ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొనసాగించాలి%ా

3.తక్షణమే విద్యుత్తు ట్రూ ఆప్ చార్జీల భారాన్ని రద్దు చేయాలని అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందిగామ పట్టణ, మండల కన్వినర్లు మహమ్మద్ మస్తాన్, మంచాల చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి నెలకుదిటి శివానాగేశ్వరావు, వైస్ ఎంపీపీ ఆకుల హనుమంతురావు, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కృష్ణ,పార్టీ నాయకులు పోతురాజు, పిల్లి జయరాజు,బుచ్చిరెడ్డి, గాడిపర్తి రామకృష్ణ,తోట అంజరావు, కర్రి రవీంద్ర,స్టాలిన్, వల్లెపు రవి, కోలేటి సుబ్బారావు, పరిసే మళ్ళీ,వడ్డెల్లి శ్రీను,షేక్ సుభాని, సారధి,ఆవుల విజయ్, కౌన్సిలర్లు యాకుబ్అలీ, కాలిక్, మహిళా నాయకులు, బండారు విజయలక్ష్మి,వల్లెపు లక్ష్మి , జొన్నలగడ్డ దుర్గా,మాడుగుగుల నాగమ్మ, వెంకట రత్నం, జ్యోతి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీ కూడికతీత పనులు..



**బాపట్ల, మే 6 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** రానున్న వర్షాకాలానికి డ్రైనేజీలు పొంగిపొర్లకొండ యుద్ధ ప్రాతిపదికన ప్రధాన మురికి కాలువలు పూడికతీత పనులు మున్సిపల్ అధికారులు చేపట్టారు. బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పది రోజుల నుండి పలు వార్డుల లో మునిసిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు పారిశుధ్యం పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం 24 వ వార్డు ఇమర్శెట్టి వారి పాలెం ప్రధాన మురికి కాలువలలో (షీల్డ్) పూడికలను తీసి ట్రాక్టర్ల ద్వారా తరలించారు. ఈ పనులను పర్యవేక్షిస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్ కరుణ మీడియాతో మాట్లాడుతూ రానున్న వర్షాకాలానికి ప్రధాన డ్రైనేజీ కాలువలలో పేరుకుపోయిన మట్టిని చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నామన్నారు.వర్షాలు పడినప్పుడు డ్రైనేజీలు పొంగిపొర్లకుండా కాలువలో సజావుగా నీరు పారేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో డ్రైనేజ్ పూడికలు తీపిస్తున్నామని ఇన్స్పెక్టర్ కరుణ తెలిపారు. అంతేకాకుండా రోడ్ల మార్జిన్ ల లో చెత్త నిలువలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ సూపర్వైజర్లు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేసవికాలం సందర్భంగా ఎండలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు టోపీలు ఉంటే కార్మికులకు ఎండకు ఉపశమనం ఉంటుంది అని గుర్తు చేయగా తప్పకుండా కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి టోపీలు ఏర్పాటు చేపిస్తామని ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణ మీడియాకు తెలిపారు.

# మండలంలో తంబళ్లపల్లి రమాదేవి విస్తృత పర్యటన



**నందిగామ, మే 06 – ప్రజాజ్యోతి** గ్రామాల్లో పనికిహార పథకం పనిచేసే ప్రజలు తమ ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహించాలని జనసేన నందిగామ నియోజకవర్గం కన్వీనర్ తంబళ్లపల్లి రమాదేవి అన్నారు మంగళవారం నందిగామ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలలో స్థానిక జనసేన నాయకులతో కలిసి ఆమె విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండాకాలంలో పనికి ఆహార పథకం పనిచేస్తున్న ప్రజలు తమ ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు పనికి ఆహార పథకంలో పనిచేసే కార్మికుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆమె స్వాగతిస్తున్నట్లు తెలియజేశారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు ఉపాధి హామీ కార్మికుల బాధలు తెలుసు అని దాని ప్రకారమే ఎవరైనా పనికి ఆహార పథకం కార్యక్రమంలో పాల్గొని అకాల మరణం పొందితే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇంతకుముందు అందించే 75 వేల రూపాయలను ఏకంగా రెండు లక్షల వరకు పెంచడం జరిగిందని ఆమె అన్నారు అంతకుముందు లింగాలపాడు, అడవిరాములపాడు గ్రామాల స్థానిక నాయకులతో కలిసి 300 మజ్జిగ ప్యాకెట్లను కార్మికులకు పంచిపెట్టారు ఉపాధి హామీ పనుల గురించి కార్మికుల కష్ట,సుఖాల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు అనంతరం అడవిరావులపాడు గ్రామంలోని నందు భక్త ఆంజనేయ స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ ఆ తరువాత లింగాలపాడు గ్రామంలోని ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ సందర్శించి హాస్పిటల్ సిబ్బందితో బాగోగులు గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సురా సత్యనారాయణ, నందిగామ మండల అధ్యక్షులు కుడుపుగంటి రాము, ఎర్రబడి సురేష్,కొట్టె బద్రి,కొమ్మవరపు స్వామి,గ్రామ జనసేన పార్టీ నాయకులు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు,వీర మహిళలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మారిన ఆరు కులాల పేర్లు..

**హైదరాబాద్ :** తెలంగాణలోని బీసీ వర్గాల్లోని ఆరు కులాల పేర్లు త్వరలో మారనున్నాయి. కొన్నేళ్లుగా తమ కులాల పేర్లను దుర్వినియోగం చేస్తున్నారని, సినిమాల్లోనూ రాజకీయాల్లోనూ అభ్యంతరకరంగా వాడుతున్నారని ఆయా కులాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారి డిమాండ్‌కు స్పందించిన తెలంగాణ బీసీ కమిషన్ పేరు మార్పునకు అంగీకరించింది.కొన్ని కులాల పేర్లను తిట్టు పదాలుగా వాడుతున్నారు. రాజకీయ నేతలు తమ ప్రసంగాల్లో, సినిమాల్లో అభ్యంతరకరరీతిలో ఉపయోగిస్తున్నారు. దీనిపై ఆయా కులాల వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కులాలను అవమానిస్తున్నారని, ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తున్నారని మండిపడుతున్నారు. చులకన భావంతో తిట్లకు ఉపయోగిస్తున్న తమ కులాల పేర్లు మార్చాలని కోరుతూ కొన్ని కులాల ప్రతినిధులు ఏళ్లుగా పోరాడుతున్నారు. ఈ మేరకు వారు బీసీ కమిషన్‌కు విజ్ఞప్తులు కూడా చేశారు.ఈ నేపథ్యంలో బీసీ జాబితాలోని ఎనిమిది కులాల పేర్లు మార్చాలని, కొన్ని పర్యాయపదాలు జోడించాలని వచ్చిన ప్రతిపాదనలపై తెలంగాణ బీసీ కమిషన్ గతంలోనే ప్రజల నుండి అభ్యంతరాలు కోరింది. ఈ మేరకు ఒక నోటిఫికేషన్‌ను సైతం జారీ చేసింది. కొన్ని కులాల పేర్లను సమాజంలో చులకనగా ఉపయోగిస్తున్నారని.. వాటిని మార్చాలని బీసీ కమిషన్ నిర్వహించిన బహిరంగ విచారణలో తేలింది. పలువురు తమ అభ్యర్థనలను బీసీ కమిషన్ కార్యాలయంలో కూడా విన్నవించారు. కుల సంఘాల ప్రతినిధులతో బీసీ కమిషన్ ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిపింది.పేరు మార్పులపై ఎవరికైనా అభ్యంతరాలున్నా లేదా ఇతర పర్యాయపదాలు సూచించాలనుకున్నా తెలియజేయవచ్చని

## ఏపీయుడబ్ల్యుజె జిల్లా కార్యవర్గ మెంబర్‌గా ఎన్నికైన సందర్భంగా లోవరాజును అభినందించిన ముదునూరి మురళి రాజు



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ :** ప్రత్తిపాడు నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా కార్యవర్గ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రత్తిపాడు మండలం ప్రింట్ మీడియా అధ్యక్షులు, మరియు విశాలాంధ్ర రిపోర్టర్, సీనియర్ జర్నలిస్ట్ బర్ల లోవరాజు ని ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ నేత, మరియు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణంరాజు స్వగృహంలో ధర్మవరంలో లోవరాజుని మురళి రాజు సాలువ పూలదండలతో అభినందించి సత్కరించారు. అలాగే లోవరాజు ఇటీవలే ప్రత్తిపాడు ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే లోవరాజుకు స్థానిక నాయకులు, అభినందనలు తెలియజేశారు

## మొక్కలు నాటి, మొక్కలు పంపిణీ చేసిన వైసీపీ నాయకురాలు జయసరిత.



**పాలకొల్లు ప్రజా జ్యోతి (కొట్టి రామం )మే 6.** రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మహిళా విభాగం ప్రదాన కార్యదర్శి కర్రా జయ సరిత తమ తండ్రి కర్రా సూర్యనారాయణ మూర్తి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం పాలకొల్లులో పలుచోట్ల మొక్కలను నాటారు. ఎక్సైజ్ కార్యాలయం , మండల పరిషత్ కార్యాలయం వద్ద మొక్కలను అందచేశారు. టిడ్కో ఇండ్లవద్ద మహిళలకు మొక్కలను అందచేశారు.ఈ సందర్భంగా జయసరిత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతివారూ బాధ్యతగా తమ ఇండ్లవద్ద మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు పార్టీ నాయకులు జోగి వెంకటేశ్వరరావు, దేవ రాజేష్ మామిడి శెట్టి చిట్టిబాబు వీరా మల్లికార్జునుడు రామానుజుల చిన మదు , కొర్రగింజల శ్రీనివాసరావు కొర్ర గింజల హనుమంతురావు హేమలత జ్యోతి కుమారి హైమావతి పెచ్చేటి లక్ష్మి విమల తదితరులు పాల్గొన్నారు.

## డా ఎన్టీఆర్ కీర్తి పురస్కారం అందుకున్న డా.జొన్నకూటి




**తూ.గో. జిల్లా, తాళ్లపూడి మండలం, మే6, ప్రజాజ్యోతిన్యూస్** తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామానికి చెందిన కవి, రచయిత, ప్రచురణ కర్త, జర్నలిస్ట్, ఉపాధ్యాయులు డా జొన్న కూటి ప్రమోద్ కుమార్ డా ఎన్టీఆర్ కీర్తి పురస్కారం అందుకున్నారు. విజయవాడ లోని హోటల్ ఐలాపురం వేదికగా ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా జరిగిన అవార్డుల ప్రదానోత్సవం వేడుకల్లో మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డు అందుకున్నారు. పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ నిర్వాహకులు డా అద్దంకి రాజా యోనా ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ డా కత్తిమండ ప్రతాప్ అధ్యక్షులుగా జరిగిన ఈ అవార్డుల ప్రధానోత్సవ వేడుకలో ఇరు తెలుగు రాష్ట్రాల నుండి సామాజిక సేవా రంగంలో ప్రసిద్ధి చెందిన దాదాపు 30 మందికి డా ఎన్టీఆర్ కీర్తి పురస్కారం పేరున మెమెంటో, శాలువా, సర్టిఫికెట్ అందచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎం ఆర్ ఐ. విభాగం కన్వీనర్ రాజశేఖర్, రాష్ట్ర ఆర్య వైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సిపల్లి హారిక, శ్రీ శ్రీ కళా వేదిక కన్వీనర్ కొల్లి రమావతి తదితరులు పాల్గొన్నారు

## సాల్ట్ భూములకు మార్కెట్ ధరలను నిర్ణయించాలి..




**బాపట్ల, మే 6( ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** సాల్ట్ భూములను పరిశీలించి, వాటికి మార్కెట్ ధరలను నిర్ణయించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సాల్ట్ భూముల పరిశీలన, ధరల నిర్ధరణపై అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆయన సమావేశం నిర్వహించారు.సాల్ట్ భూములు ఉన్న ప్రాంతాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. దీనికోసం జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లా పరిధిలోని చిన్నగంజాం మండలంలో 2,486 ఎకరాల భూములు సాల్ట్ కమిషన్ అధీనంలో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆ భూములను సర్వే చేయాలన్నారు. ఆ భూమి ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర నివేదిక రూపొందించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. తదుపరి ఆ ప్రాంతంలో మార్కెట్ ధరలు, సాల్ట్ భూముల విలువను నిర్ధరణ చేస్తూ ధరలపై నివేదిక సమర్పించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారి, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి.





**గుమ్మాలులులో గోనెసంచులకోసం పడుగాపులు పడుతున్న రైతులు.**

**రైతులకు గోనె సంచులు అందించాలి.సిపిఎం డిమాండ్.**

**పోడూరు, మే 6ప్రజాజ్యోతి న్యూస్ :** ధాన్యం కొనుగోలులో కౌలురైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, గోను సంచులు కొరత లేకుండా చేయాలని పోడూరు సిపిఎం పార్టీ మండల కన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు, పిల్లి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోడూరు లోని పలు ప్రాంతాల్లో మంగళవారం రైతు పొలాల్లో పర్యటించి కళ్ళాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడామన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు లో జాప్యం జరుగుతుందన్నారు. 126 రకం ధాన్యం కొనుగోలులో మిలర్స్ వెనకడుగు వేస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. కౌలురైతులతో మాట్లాడే సమయంలో పలువురు మాట్లాడుతూ రైతుభరోసా సిబ్బంది తేమశాతం నిర్ధారణ రశీదులు ఇవ్వడంలేదని దీంతో ధాన్యం పట్టే మధ్యవర్తులు తిరిగి తేమశాతం వేసి వాళ్ళదగ్గర వచ్చినదే ఫైనల్ అని మిల్లర్లకు డబ్బులు కట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ధాన్యం మిల్లులకు వెళ్ళాక తరుగుశాతం, నూకశాతం పేరుతో వేలాది రూపాయలు కట్టించుకుంటున్నా అధికారులెవరు పట్టించుకోవడం లేదన్నరన్నారు. ధళారీల దోపిడీ అరికట్టి, రైతుసేవా కేంద్రంలో తేమశాతం రశీదులు ఇవ్వాలని, తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. 126 రకం ధాన్యం కానీ 1121రకం ధాన్యం మాత్రమే కొంటున్నారని రైతులు వాపోయారన్నారు.ఒక ప్రక్క అకాల వర్షం, ఒకప్రక్క గోనెసంచులు కొరత అని మండిపడ్డారు. గుమ్మలూరు రైతు సేవా కేంద్రంలో గోనెసంచులు లేక రైతులు ఉదయం నుంచి రాత్రి 8గంటల వరకు పడుగాపులు కాయవలసిన పరిస్థితి ఏర్పడటం హేయమైన చర్య అన్నారు. అధికారులు స్పందించి వెంటనే గోనె సంచులు కోరటలేకుండా చేసి, అన్నిరకాల ధాన్యాలను వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## తండాలో వెలసిన మారమ్మ దేవర ఉత్సవాలు..



**ప్రజా జ్యోతి తుగ్గలి :** మండలం పరిధిలోని రోళ్లపాడు తండాలో వెలసిన మారెమ్మ జాతర ఉత్సవాలు మంగళవారము ఘనంగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరిగింది. గత కొన్ని సంవత్సరాలు నుండి గ్రామంలో వెలిసిన మారెమ్మ అవ్వకు గ్రామ పెద్దలు దేవర ఉత్సవాలను నిర్వహిస్తూ ఉన్నారు. అందులో భాగంగానే మంగళవారము అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నేడు రాంపల్లి గ్రామంలో 30 కుటుంబాలు భారతీయ జనతా పార్టీలో చేరిక

**ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఆధ్వర్యంలో**

**బిజెపి మండల అధ్యక్షులు చక్రాల టైలర్ లక్ష్మన్న.....**



**ప్రజా జ్యోతి తుగ్గలి** ఆదోని శాసనసభ్యులు పార్థసారథి బుధవారం రాంపల్లి గ్రామానికి వస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు చక్రాల టైలర్ లక్ష్మన్న పేర్కొన్నారు .ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఆధ్వర్యంలో రాంపల్లి గ్రామంలో 30 కుటుంబాలు భారతీయ జనతా పార్టీలో చేరుతున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున హాజరవుతున్నట్లు లక్ష్మన్న తెలిపారు.

## ఏపీయుడబ్ల్యుజె కాకినాడ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన లోవరాజును సన్మానించిన: ముదునూరి మురళీకృష్ణ రాజు



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు** ప్రత్తిపాడు: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) కాకినాడ జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రత్తిపాడు మండలం ప్రింట్ మీడియా అధ్యక్షులు, మరియు విశాలాంధ్ర రిపోర్టర్, సీనియర్ జర్నలిస్ట్ బర్ల లోవరాజు ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళి కృష్ణంరాజు మంగళవారం సన్మానించారు. అలాగే లోవరాజు ఇటీవలే ప్రత్తిపాడు ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఇప్పుడు ఏపియుడబ్ల్యుజె లో కాకినాడ జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు. దీంతో ఆయనను మురళి కృష్ణంరాజు ధర్మవరం ఆయన స్వగృహంలో సత్కరించారు. అలాగే లోవరాజుకు పలువురు నాయకులు, శుభాకాంక్షలు తెలిపారు

## శక్తి యాప్ గురించి విస్తృతంగా అవగాహన



**బాపట్ల మే 6 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన శక్తి యాప్ ఆవశ్యకత, వినియోగం, దానిలో నిక్షిప్తం చేయబడిన పలు అంశాల గురించి జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని శక్తి బృందాలు మంగళవారం మహిళలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. బాపట్ల, చీరాల, రేపల్లె సబ్ డివిజన్ లకు చెందిన శక్తి బృందాలు జిల్లాలోని కోచింగ్ సెంటర్స్, ఫ్యాక్టరీలు, మాల్స్, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ లు, ఇతర కార్యాలయాలు, జన సమూహం ఉండే ఇతర ప్రదేశాలతోపాటు జిల్లాలోని పలు ముఖ్యమైన ప్రాంతాలను సందర్శించారు. మహిళలకు శక్తి యాప్ ను ఏ విధంగా వారి మొబైల్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలి, వినియోగించు విధానం, యాప్ లో పొందుపరచబడి ఉన్న విస్తృతమైన సమాచారం గురించి వివరించినారు. అంతేకాకుండా గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ , బాల్య వివాహాల నిషేధ చట్టం, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టం, వివిధ హెల్ప్ లైన్ నెంబర్లు వాటిని వినియోగించుకునే సందర్భం తదితర విషయాల గురించి అవగాహన కల్పించారు.

## బోయ వాల్మీకుల కు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ చేయాలి:

**పత్తికొండ నియోజకవర్గ కార్యదర్శి చెన్నకేశవ నాయుడు**



**ప్రజా జ్యోతి తుగ్గలి** మదనంతపురం గ్రామం లో %దీూ% ముఖ్య నాయకులతో%దీూ% పత్తికొండ నియోజకవర్గం కార్యదర్శి చెన్నకేశవ నాయుడు తుగ్గలి మండల అధ్యక్షుడు వివి నాయుడు సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకులకు ఇచ్చిన ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ అంశాన్ని తక్షణమే అమలు చేయాలని వాల్మీకి ఫెడరేషన్కు నిధులు మల్లించాలని వాల్మీకుల పైన అక్రమంగా %ూజ/ూు% ఉన్నటువంటి కేసుల ను తొలగించాలని లేనియెడల పోరాటాలకు దిగుతామని వారన్నారు ఈ కార్యక్రమంలో %ఖ%,లక్ష్మణ్,%+%.రవి,%ఎ%.రాజు,%ఎ%. రామకృష్ణ,%జూ%. నారాయణ, %+%.రామప్ప,%జ%.నాగేంద్ర,%ూ%.చిన్న రంగస్వామి,%జూ%.చిరంజీవి,%య%.సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు, చిరు వ్యాపారులు బి అలెర్ట్

**ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే**

**నందిగామ ట్రాఫిక్ పోలీస్**



**నందిగామ, మే 06 - ప్రజాజ్యోతి** ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని లేకుంటే వాటిని ఉల్లంఘించిన వారిపై జరినామ తప్పదని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.మెయిన్ బజార్ లో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా సోమవారం ట్రాఫిక్ ఎస్సై ఇన్చార్జి శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి వాహనదారులకు, తోపుడు బండ్లకు నిర్దిష్ట ప్రదేశంలోనే పార్కింగ్ చేయవలసిందిగా కోరారు.నందిగామ పట్టణం మెయిన్ రోడ్ లో గల వాహనదారులు ఎక్కడబడితే అక్కడ పార్కింగ్ చేయకుండా ఉండాలని నందిగామ ట్రాఫిక్ ఇన్చార్జి ఏఎస్ఐ శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు.

పట్టణంలో చిరు వ్యాపారులు తమ యొక్క బండ్లను ట్రాఫిక్కు అంతరాయం లేకుండా నిబంధనను పాటించాలని ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.షాపు యజమానులకు మీ షాపుకు వచ్చే వాహనదారులకు పార్కింగ్ లోనే పెట్టాలని వాహనదారులతో చెప్పాలని కోరారు. మెయిన్ బజార్ లో ప్రజలకు ఇబ్బందు లేకుండా వాహనదారులు తోపుడు బండ్లు నిర్దిష్ట ప్రదేశంలోనే పార్కింగ్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జి ఎస్ఐ శ్రీనివాసరావు మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొగులూరు టిడిపి అధ్యక్షుడిగా నరసయ్య



**కంచికచర్ల, మే 06 - ప్రజా జ్యోతి** కంచికచర్ల మండలం మోగులూరు గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కోగంటి బాబు, మాజీ అధ్యక్షులు గుత్తా వెంకటరత్నం, తాడపనేమి లక్ష్మణరావు ఆధ్వర్యంలో మోగులూరులో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ సమావేశం జరిపారు. ఈ సమావేశంలో వెలగ నరసయ్య ను గ్రామ పార్టీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ముఖ్యమంత్రి కార్యాలయానికి నేరుగా ఫిర్యాదు..



**బాపట్ల, మే 6 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పిజిఆర్ఎస్ ద్వారా నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం సమర్థంగా పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలన్నీ పరిష్కరించడానికి ప్రతి సోమవారం పిజిఆర్ఎస్(ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో నిరాదరణకు గురయ్యే గిరిజన మరియు దివ్యాంగుల కోసం ప్రతి నెలలో నాలుగో శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. జిల్లా స్థాయిలో జరిగే గ్రీవెన్స్ లో ప్రజలు నేరుగా కలెక్టర్ ని కలిసి ఫిర్యాదులు చేయవచ్చన్నారు. వినతి పత్రాల ద్వారా వారి సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకురావచ్చన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్లు, ఎంపీడీవోలకు ఫిర్యాదులు చేయవచ్చన్నారు. ప్రజలు తమ సమస్యలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు చేయడానికి కాల్ సెంటర్ నెంబర్ 1100 ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ నెంబర్ కి కాల్ చేసి వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఆయన అన్నారు. ప్రజలు చేసే ప్రతి ఫిర్యాదును తక్షణమే రిజిస్ట్రేషన్ చేసి, రసీదు అందజేస్తారనన్నారు. ఫిర్యాదు దారుడి సమస్య పరిష్కారం అవ్వగానే మీ సమస్య పరిష్కారం అయ్యిందంటూ తెలుగులోనే ఫిర్యాదుదారుడికి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారని అన్నారు. మనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వాట్సాప్ గవర్నెన్స్ ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా సుమారు 200 ప్రభుత్వ సేవలను ప్రజలకు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ మొబైల్ నెంబర్ నుండి వాట్సాప్ నెంబర్ 91 9552300009 కు హాయ్ అని పంపి సేవలను పొందవచ్చని ఆయన వివరించారు.

## బంగారు కుటుంబం గృహాన్ని సందర్శించిన కమిషనర్..



**బాపట్ల, మే 6 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రతి కుటుంబం విజయం సాధించే అవకాశం ఉన్నప్పుడే నిజమైన శ్రేయస్సు సాధించబడుతుందనే నమ్మకంపై ఆధారపడి ఉంటుందని మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో జీరో పావర్టీ-పి4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) ఇనిషియేటివ్ ద్వారా, సంపన్న పౌరులు (మార్గదర్శి) ఆర్థికంగా బలహీనంగా ఉన్న కుటుంబాలకు (బంగారు కుటుంబం) సామాజిక , ఆర్థిక మరియు సంపూర్ణ సహాయం అందించటంలో తన వంతు బాధ్యతగా ఆయన మద్దతు ఇవ్వడానికి "మార్గదర్శి" గా ముందుకు వచ్చారు. అందులో భాగంగా బాపట్ల పురపాలక సంఘ పరిధిలో ఇప్పటికీ 5 ఎస్టి బంగారు కుటుంబాలను దత్తతు తీసుకోగా మూడవ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ లో ఆయన ఒక బంగారు కుటుంబమైన మొదగండి సంధ్య గృహాన్ని స్వయంగా సందర్శించారు. వారి కుటుంబ స్థితిగతులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంభ వివరముల గురించి అడుగగా ముగ్గురు సంతానమని తెలిపారు. ఆ ముగ్గురు పిల్లలతో కమీషనర్ కొంతసేపు ముచ్చటించారు. పిల్లలు విద్య కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. వారి కుటుంబ ఎదుగుదల మరియు సమిష్టి వృద్ధి ప్రయాణానికి వారికి కొన్ని సూచనలు చేశారు. పట్టణ ప్రజలను ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ బాపట్ల పురపాలక సంఘంలో 13,336 కుటుంబాలను సర్వే చేయగా ప్రభుత్వం 2,359 కుటుంబాలను బంగారు కుటుంబాలుగా ఎంపిక చేసినట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న పట్టణ పౌరులు పెద్ద మనసుతో ఈ పి 4 ద్వారా 2,359 కుటుంబాలను దత్తత తీసుకోవడం ద్వారా వారి బంగారు శ్రేయస్సుకు దోహదపడే భవిష్యత్తును సాకారం చేసుకోవడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## గంగమ్మకు ఎమ్మెల్యే పట్టువస్త్రాలు సమర్పణ..





**మే 6,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ జాతర చాటింపు సందర్భంగా మంగళవారం సతీసమేతంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టిటిడి పాలకమండలి సభ్యులు పనబాక లక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు మబ్బు దేవ నారాయణ రెడ్డి, రాజా రెడ్డి, ఆర్ సి మునికృష్ణ, మహేష్ యాదవ్ లు ఆలయ పూజారులతో కలిసి గంగమ్మ తల్లి ఆలయం లోని విశ్వరూప స్థూపానికి పరిమళ పవిత్ర జలాలతో అభోషేకం చేసి, అమ్మవారికి వడిబాల కట్టి, అమ్మ వారికి అభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ.. గంగమ్మ తల్లి చల్లని దీవెనలు, అశీసులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, తిరుపతి జిల్లా ప్రజలందరూ కూడా వారి, వారి కుటుంబ సభ్యులతో వేషధారణలతో వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆ తల్లి దీవెనలు ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో.. కూటమి నేతలు, స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమరావతి రింగ్ రోడ్ నుండి నిజాంపట్నం పోర్టు వరకు కనెక్టివిటీ...

**గుంటూరు మే 6 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నుండి నిజాంపట్నం పోర్ట్ వరకు క్రొత్తగా ( గ్రీన్ ఫీల్డ్ ) నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణంపై స్టేక్ హోల్డర్స్ తో మంగళవారం మధ్యాహ్నం కలక్టరేట్ లోని మినీ శంకరన్ హాల్ లో జరిగిన సమావేశంలో గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి , బాపట్ల పార్లమెంట్ సభ్యులు టీ. కృష్ణ ప్రసాద్ , గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు , బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, జియంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపట్ల పార్లమెంట్ సభ్యులు టీ. కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నుండి నిజాంపట్నం పోర్ట్ వరకు క్రొత్తగా ( గ్రీన్ ఫీల్డ్ ) నాలుగు లైన్ల 47.848 కి.మీ రోడ్డు నిర్మాణం వల్ల ఎనలేని ఆర్థిక అభివృద్ధి జరుగుతుందన్నారు. అలాగే లాజిస్టిక్ ఎఫిషియన్సీ పెరుగుతుందన్నారు. ఈ నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి సంబంధిత కేంద్ర మంత్రులతో అనేక దఫాలుగా చర్చించి వారిని ఒప్పించి ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టేందుకు ఎంతో కృషి ఉందని చెప్పారు ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి అయితే సూర్యలంక బీచ్ , చీరాల బీచ్ తో పాటు అనేక ఆధ్యాత్మిక ప్రదేశాలు మరియు పొన్నూరు లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం పర్యాటకపరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. వైజాగ్ చెన్నయ్ ఇండస్ట్రీయల్ కారిడార్ కు మంచి కనెక్టివిటీ ఏర్పడుతుందని వివరించారు. దీనివల్ల నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ కు ఎక్కడా అవరోధం లేకుండా రోడ్డు ఏర్పడడం వల్ల మరింత ఆర్థిక అభివృద్ధి బలోపేతం అవుతుందని ఎంపీ వివరించారు. రోడ్డు నిర్మాణ పనులకు అన్ని అనుమతులు పొందిన తరువాత ఆరు మాసాల్లోపు భూ సేకరణ పనులు



పూర్తి చేయాలని అలాగే 18 మాసాల్లోపు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలనేది తన ఆకాంక్షని పేర్కొన్నారు అనంతరం స్టేక్ హోల్డర్స్ అయిన ఆర్ అండ్ బి , విద్యుచ్ఛక్తి , ఇరిగేషన్ , రైల్వే , ఫిషరీస్ , అగ్రికల్చర్ , పంచాయితీ రాజ్ , దేవాదాయ శాఖ , అటవీ శాఖ అధికారులు వారి వారి శాఖలకు సంబంధించి ఏదైనా అంశాలు వుంటే పూర్తి వివరాలతో శుక్రవారం సాయంత్రం లోపు అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మరియు బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సూచించారు. వారు అందించిన వివరాలను సేకరించి ప్రాజెక్టు రిపోర్ట్ తయారు చేసి ఢిల్లీ లోని నేషనల్ హైవే అథారిటీకి పంపి రోడ్డు నిర్మాణానికి అనుమతులు కోరడం జరుగుతుందని తెలిపారు. సమావేశ ప్రారంభంలో రోడ్డు నిర్మాణానికి సంబంధించి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా నేషనల్ హైవే అథారిటీ అధికారులు వివరించడం జరిగింది. ఈ సమావేశంలో ఎన్ హెచ్ ఏ ఐ ప్రాజెక్టు పార్వతీశం , డిఆర్ఓ ఎన్.ఎస్.కే.ఖాజావలి , పంచాయితీ రాజ్ ఎస్.ఈ బ్రహ్మయ్య, డిపిఓ నాగసాయి కుమార్, స్టేక్ హోల్డర్స్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పట్ల ముఖ్యమంత్రి వాఖ్యలు ఆక్షేపనీయం

**జగిత్యాల, :** ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి గా తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తెలంగాణ ప్రజలను ఢిల్లీలో దొంగలుగా చూస్తున్నారని, ఉద్యోగులు ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటున్నారనే విధంగా వాఖ్యలు చేయడాన్ని డీటీఫ్ తీవ్రంగా ఖండిస్తున్నదని జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శి ఏ. నరేందర్ లు పేర్కొన్నారు. మంగళవారం రాంరెడ్డి, నరేందర్ లు జగిత్యాల లో మాట్లాడుతూ ఉద్యోగులు తెలంగాణ అభివృద్ధికి, సంక్షేమానికి వ్యతిరేకం కాదున్నారు. ప్రజలు పాలకులకు అధికారాన్ని అప్పగించింది ప్రజలందరీ బాగోగుల కోసమేనని చెబుతూ ఉద్యోగులు కూడా ప్రజలలో భాగమేననే విషయాన్ని ముఖ్య మంత్రి గుర్తుంచుకోవాలన్నారు. ఉద్యోగులు జి.పి.ఎఫ్, టిఎస్‌జిఎల్ఐ లలో తాము దాచిపెట్టుకున్న సొమ్మును ప్రభుత్వం తిరిగి ఇవ్వకుండా సంవత్సరాలుగా పెండిరగ్‌లో ఉంచడం, 30 ఏళ్ళకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా సేవలు అందించి రిటైర్డ్ అయినప్పటికీ పెన్షనరీ ప్రయోజనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తే ప్రభుత్వం ఉద్యోగులు బోనస్ ఇవ్వాలని ఉద్యమాలు చేస్తున్నారని ప్రజలను, సమాజాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ముఖ్యమంత్రి అసత్యాలను మాట్లాడడం శోచనీయమన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రేస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలనే డిమాండ్లుగా చేసుకొని నేడు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు





ఉద్యమిస్తున్నాయని, ప్రభుత్వం గత పదిహేను నెలలుగా అనేక మార్లు ఉద్యోగ జె.ఎ.సి.తో చర్చలు జరిపి పరిష్కరిస్తామని చెప్పి నేడు ఉద్యోగులకు మొండి చెయి చూపెడుతూ వంచించడం తగధన్నారు.ఉద్యోగ జె.ఎ.సి. ప్రభుత్వం ముందు పెట్టిన 57 డిమాండ్లలో సుమారు 40 డిమాండ్లు ఆర్థికేతరమైనవేనని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వేసిన మంత్రుల ఉప కమిటీ అనేది పేరుకే మిగిలిపోయిందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా దివాళ తీయడానికి ప్రభుత్వ పాలకులే బాధ్యత వహించాలన్నారు. పాలకులు అడ్వర్‌టైస్‌మెంట్లు, హెలికాప్టర్ల ప్రయాణాల మీద పెడుతున్న అడ్డగోలు ఖర్చులను తగ్గించి ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచకుండా సామాన్య, మధ్యతరగతి ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరించడం సరికదన్నారు. ఉద్యోగులను బెధిరించి ప్రజలకు, ఉద్యోగులకు మధ్య చిచ్చుపెట్టి బాధ్యతల నుండి తప్పించుకొనే ప్రయత్నంలో భాగంగానే ముఖ్యమంత్రి ఉద్యోగులపై అసంబద్ధ వాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. ఉద్యోగులు న్యాయపరంగా రావాల్సిన హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని, ప్రజల సంక్షేమానికి, హక్కులకై డిటిఎఫ్ పక్షాన నిలబడతామని రాంరెడ్డి, నరేందర్ లు స్పష్టం చేశారు.

# దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్..

**హైదరాబాద్ :** సరిహద్దుల్లో ఏర్పడిన ఉద్రిక్తత పరిస్థితులు, ఉగ్రవాద శిబిరాలపై భారత్ దాడులు చేయడానికి రెడీ అవుతున్న సమయంలో.. దేశ ప్రజలందరిలో యుద్ధ సన్నద్ధత ఉండేలా చూసేందుకు సివిల్ మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నారు. ఈ సివిల్ మాక్ డ్రిల్ ఏర్పాట్లపై కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్ మంగళవారం అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల (఑ులు) ప్రధాన కార్యదర్శులతో కీలకమైన సమావేశాన్ని నిర్వహించారు.హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఓఊం) అన్ని రాష్ట్రాలు మరియు ఑ులు మే 7న సమన్వయంతో కూడిన సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించాలని ఇప్పటికే సర్క్యులర్ జారీ చేసి చేసిదం?. భారతదేశంలోని 244 జిల్లాల్లో ఈ డ్రిల్స్ జరుగుతాయి. వీటిలో చాలా వరకు యుద్ధ సమయ పరిస్థితులతో సహా వివిధ ముప్పులకు గురయ్యే పరిస్థితుల్లో ఎలా బయట పడాలో ప్రాక్టీస్ చేస్తారు. శత్రు దాడులు లేదా అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంసిద్ధతను అంచనా వేయడం, మెరుగుపరచడం ఈ సివిల్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం. ఈ మాక్ డ్రిల్ యుద్ధం లాంటి పరిస్థితిని కృత్రిమంగా సృష్టిస్తుంది. సైరన్‌ల మోత, స్థానిక అత్యవసర సేవలు, సమన్వయంతో స్పందించడం వంటివి ఉంటాయి. రతికూల వాతావరణంలో తలెత్తే ఆకస్మిక పరిస్థితులకు దేశాన్ని మరియు దాని పరిపాలనా చట్రాన్ని సిద్ధం చేయడమే ఈ సివిల్ మాక్ డ్రిల్ ఆలోచన. ఈ తరహా మాక్ డ్రిల్ దేశంలో నిర్వహించడం చాలా కాలం తర్వాత ఇదే మొదటి సారి. 1971లో చివరి సారిగా నిర్వహించారు. 1999 కార్గిల్ యుద్ధం సమయంలో కూడా అలాంటి జాతీయ స్థాయి పౌర రక్షణ డ్రిల్స్ నిర్వహించలేదు. ఈ మాక్ డ్రిల్స్ లో ప్రజాసహకారం ముఖ్యం. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళాలు, ఆరోగ్య విభాగాలు, స్థానిక పోలీసులు మరియు జిల్లా పరిపాలనలు అన్నీ ఈ కసరత్తులో పాల్గొంటాయి. బీజేపీ కార్యకర్తలందరూ పాలు పంచుకోవాలని బీజేపీ పిలుపునిచ్చింది.



మే 7న సివిల్ ?క్ డ్రిల్ జరుగుతుంది. ఎయిర్ సైరన్స్ ఉంటాయని పౌరులను భయపడవద్దని కోరుతున్నారు. గ్రామ స్థాయి వరకు ఈ కసరత్తు చేరేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నగరాల్లో సంపూర్ణంగా విద్యుత్ నిలిచిపోతుందని ఇదంతా ప్రాక్టీస్ లో భాగమని చెబుతున్నారు. ఈ సమావేశంలో దాడులకు అవకాశం ఉన్న జిల్లాలను మూడు కేటగిరీలుగా విభజించారు. ప్రధాని నివాసం, త్రివిధ దళాల హెడ్ క్వార్టర్స్ ఉండడంతో కేటగిరి 1లో దేశ రాజధాని ఢిల్లీ, తారాపూర్ అణు కేంద్రం ఉన్నాయి. కేటగిరి 2లో తెలుగు రాష్ట్రాల్లోని విశాఖపట్నం, హైదరాబాద్‌లు ఉన్నాయి.రేపు మొత్తం 259 చోట్ల మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. కశ్మీర్, గుజరాత్, హిర్యాణా, అస్సాం, రాజస్థాన్, పంజాబ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అత్యధిక చోట్ల డ్రిల్స్‌కు ఏర్పాట్లు చేశారు.మెట్రోలు, రక్షణ సంస్థలు, కీలక ప్రాజెక్టుల రక్షణ పైన రేపు మాక్ డ్రిల్ జరగనుంది. ఈ మాక్ డ్రిల్స్‌లో అధికారులతో పాటు సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోంగార్డులు, ఎన్‌సీసీ/ ఎన్ఎస్ఎస్, నెహ్రూ యువకేంద్రాలు, కళాశాలలు/ పాఠశాలల విద్యార్థులను భాగస్వాముల్ని చేయనున్నారు. శత్రుదాడి జరిగినప్పుడు స్వీయరక్షణతో పాటు విద్యార్థులు, యువకులు ఎలా ప్రతిస్పందించాలో అవగాహన కల్పించాలని హోంశాఖ తెలిపింది. 54 ఏండ్ల తర్వాత దేశంలో సెక్యూరిటీ మాక్‌డ్రిల్స్ నిర్వహణ కొత్తదేమీ కాదు. అదే సంవత్సరం 1971లో బంగ్లాదేశ్ విముక్తి కోసమని భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధం జరిగింది. ఆ సమయంలో పౌరుల భద్రత కోసమని అప్పటి ప్రభుత్వం యుద్ధానికి ముందు సెక్యూరిటీ మాక్ డ్రిల్స్‌ను నిర్వహించింది. ఇప్పుడు 54 ఏండ్ల తర్వాత మళ్లీ ప్రభుత్వం మాక్‌డ్రిల్స్ నిర్వహిస్తున్నది.

## 0తెలంగాణ ప్రజల్ని మోసం చేయడానికి కొత్త రాగం తీసుకున్నకవిత

పదేళ్లు మా నాయన సామాజిక తెలంగాణ పట్టించుకోలేదు అని ఒప్పుకున్న కవిత

మనసులో మాటలు ఆమెకు తెలియకుండానే బయటకు వచ్చాయి

పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి




**హైదరాబాద్ :** తెలంగాణ ప్రజల్ని మోసం చేయడానికి కవిత కొత్త రాగం తీసుకున్నదని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శించారు. గాంధీ భవన లో మెడియా సమావేశం లో మాట్లాడుతూ అధికారం పోయాక చాలా పెద్ద మాటలు మాట్లాడుతుంది అధికారంలో ఉండగా గుర్తుకు రాని మాటలు ఇప్పుడు మాట్లాడుతుంది . మీ నాయన సీఎం గా ఉన్నప్పుడు సామాజిక తెలంగాణ గుర్తుకు రాలేదా అధికారం పోయాక ఇప్పుడు గుర్తుకు వచ్చిందా..? అని ప్రశ్నించారు. ఇప్పటికే తెలంగాణ లో రాహుల్ గాంధీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో..సామాజిక ప్రజా పరిపాలన కొనసాగుతుంది. . స్వేచ్ఛగా గొంతు విప్పి మాట్లాడే స్వేచ్ఛ కాంగ్రెస్ ఇచ్చింది ఆ స్వేచ్ఛ లోనే నీ గొంతు కూడా మాట్లాడుతుంది . కొత్త కొత్త రాగాలు ఎంచుకుని ..నటించడం కవిత మీ కుటుంబానికి సాధ్యం మీ నాయనది నటన పాలన...కాంగ్రెస్ ది ప్రజా పాలన ఇందిరా పార్క్ లో కూర్చొని మాట్లాడుతున్నారు అంటే అది కాంగ్రెస్ ఇచ్చిన స్వేచ్ఛ నే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే స్వేచ్ఛ కోరుకున్నారు తెలంగాణ ప్రజలు అందుకే కాంగ్రెస్ స్వేచ్ఛ ఇచ్చింది ఇందిరా పార్క్ కాదు...జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ముందు కూడా ధర్నా చేసే స్వేచ్ఛ ఇచ్చింది ప్రజలు కోరుకున్న స్వేచ్ఛ ఇచ్చినం ప్రజా పాలన కోరుకున్నారు.. అదీ ఇచ్చాం సామాజిక తెలంగాణ కోరుకుంది... రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు కుల గణన చేసింది ప్రభుత్వం బి ఆర్ ఎస్ పాలన యాక్టింగ్.. కాంగ్రెస్ పాలన రియాల్టీ లో ఉంది బి ఆర్ ఎస్ పాలనకీ..కాంగ్రెస్ పాలనకు తేడా ఉందికొత్త సిలబస్ తో మోసానికి ప్రణాళిక లెక్క కవిత ప్లాన్ కనపడింది తెలంగాణ ప్రజలు బి ఆర్ ఎస్ నీ నమ్మే పరిస్థితిలో లేరు సీఎం రేవంత్..పదేళ్లు పరిపాలన ఇస్తారు అని అన్నట్టు ప్రజలు ఇస్తారు కాంగ్రెస్ కార్యకర్తలకు విశ్వాసం ఉందిస్వేచ్ఛ ఉండాలంటే కాంగ్రెస్ ఉండాలి అని అనుకుంటారు బి ఆర్ ఎస్ నీ అధికారంలోకి తెచ్చుకుని బందీ గా ఉండాలని కోరుకోరు కాంగ్రెస్ నీ ప్రజలు నమ్మారు..నమ్ముతూనే ఉంటారు కవిత చెప్పకనే చెప్పింది..పదేళ్లు మా నాయన సామాజిక తెలంగాణ పట్టించుకోలేదు అని ఒప్పుకుందికవిత మనసులో మాటలు ఆమెకు తెలియకుండానే బయటకు వచ్చాయన్నారు.

## 15 ఏళ్ల తర్వాత ఓబులాపురం మైనింగ్ కేసులో సిబిఐ కోర్టు తుది తీర్పు

**గాలి జనార్దన్ రెడ్డి సహా ఐదుగురికి ఏడేళ్ల జైలు శిక్ష ఖరారు**

**హైదరాబాద్ :** 15 ఏళ్ల తర్వాత ఓబులాపురం మైనింగ్ కేసులో సిబిఐ కోర్టు తుది తీర్పును వెలువరించింది. ఈ కేసులో గాలి జనార్ధన్‌రెడ్డి సహా ఐదుగురిని దోషులుగా తేల్చింది. ఎ1గా బివి శ్రీనివాసరెడ్డి, ఎ2గా గాలి జనార్ధన్‌రెడ్డిలను, ఎ3గా విడి రాజగోపాల్‌ను, ఎ4గా ఒఎంసి కంపెనీని, ఎ7గా మెఫజ్ అలీఖాన్‌ను దోషులుగా నిర్ధారించింది. ఈ కేసులో గాలి జనార్ధన్ రెడ్డి సహా మిగితా వారికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష విధించింది. 2022లోనే ఎ6గా ఉన్న శ్రీలక్ష్మిని ఈ కేసులో నుంచి హైకోర్టు డిశ్చారి చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసులో ఎ9గా ఉన్న సబితా ఇంద్రరెడ్డిని నిర్ధోషిగా తేల్చింది. 2004-2009 మధ్య గనుల మంత్రిగా సబిత పని చేశారు. ఇప్పటికే ఈ కేసులో ఎ5గా ఉన్న లింగారెడ్డి మృతి చెందారు. ఎ8 విశ్రాంత ఐఎఎస్ కృపానందంను కూడా నిర్ధోషిగా కోర్టు తేల్చింది.ఓఎంసీ ఆక్రమణలు, అక్రమ మైనింగ్‌పై 2009లో నాటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. 2011లో మొదటి ఛార్జిషీట్ దాఖలు చేసింది. అనంతరం ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి, గాలి జనార్ధన్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు మెఫజ్ అలీఖాన్, అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని నిందితులుగా చేర్చింది. మొత్తంగా ఈ కేసులో 9 మందిని నిందితులుగా చేర్చింది. ఏ1గా బీవీ శ్రీనివాసరెడ్డి, ఏ2గా గాలి జనార్ధన్ రెడ్డి, ఏ3గా గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్, ఏ4గా ఓఎంసీ మైనింగ్ కంపెనీ, ఏ5గా లింగారెడ్డి, ఏ6 ఐఏఎస్ శ్రీలక్ష్మి, ఏ7గా మెఫజ్ అలీఖాన్, ఏ8గా మాజీ ఐఏఎస్ కృపానందం, ఏ9గా సబితా ఇంద్రారెడ్డి పేర్లను చేర్చింది. ఈ కేసులో భాగంగా నాంపల్లి సీబీఐ కోర్టు 219 మంది సాక్షులను విచారించింది. 3400 పత్రాలను పరిశీలించింది.

## వక్ఫ్ చట్టం రద్దుకై ముస్లిం సోదరులు భారీ ర్యాలీ

**జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పణ**

**జగిత్యాల :** వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ముస్లిం సోదరులు డిమాండ్ చేశారు. వాక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకిస్తూ సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ముస్లిం సోదరులు ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, సెక్యులరిస్టు, బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలను పట్టుకుని,ప్లకార్డులతో, నల్ల బ్యాడ్జీలు ధరించి వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆనంతరం భారీ ర్యాలీ, నిరసన చేపట్టారు.ఈ మేరకు క్లాక్ టవర్ నుండి కలెక్టరేట్ దాకా ర్యాలీ వెళ్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.ఆనంతరం పలువురు ముస్లిం సోదరులు మాట్లాడుతూ వాక్ఫ్ సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో ముస్లింల హక్కులను హరిస్తున్నారని,ముస్లింలు వారి అభివృద్ధి కోసం ఏర్పాటు చేసుకున్న వక్ఫ్ భూములను, ఆస్తులను చట్టం రూపంలో ప్రభుత్వం దోచుకోవటానికి తెరతీసిందని అన్నారు. ముస్లింలకు ఇబ్బంది కలిగించే విషయముగాను, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఇవ్వబడినటువంటి మత స్వేచ్ఛని మత కార్యకలాపాల విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవడం సరికాదని అన్నారు. లౌకిక దేశమైన భారత దేశము అన్ని మతాలకు సోదర భావాన్ని కల్పించే అత్యున్నత దేశమని ఈ దేశంలో హిందూ ముస్లింలు భాయ్ భాయ్ గా ఉంటున్న తరుణంలో ఇలాంటి సున్నితమైన అంశాల పట్లచట్టాలను తీసుకుని వచ్చి ముస్లిం సమాజంలో భయాందోళనలు రేకెత్తించే విధంగా ఉన్న ఈ చట్టాన్ని తామంతా వ్యతిరేకిస్తున్నామని ముస్లిం సోదరులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బారి,సీరాజ్ ఉద్దీన్ మన్సూర్,నేహాల్,మీర్ ఖాజీమ్ అలీ,కమల్,మన్సూర్, మేరాజ్,ఆదిల్,ముబాశీర్,హాబీబ్, రియాజ్ ,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ పూర్ణిమ మహోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ

**జగిత్యాల :** ప్రపంచ మానవాళికి చరిత్రలో గొప్ప ఆధ్యాత్మిక గురువు గౌతమ బుద్ధుని జన్మదినం వైశాఖ పౌర్ణమి బుద్ధ పూర్ణిమ ఉత్సవాలు ఈనెల 12వ తేదీన మెట్పల్లి పట్టణ కేంద్రంలో నవయాన్ బుద్ధిష్టు సొసైటీ మెట్పల్లి ,బుద్ధిష్ట్ ఇంటర్నేషనల్ నెట్వర్క్ ఆధ్వర్యంలో జరుగుతున్న సందర్భంగా బుద్ధ పూర్ణిమ కరపత్రాలను జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్ డి ఓ ఆఫీస్ కార్యాలయంలో వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భగవాన్ బుద్ధ పూర్ణిమ జయంతి మహోత్సవ కార్యక్రమానికి జిల్లాలోని అంబేద్కర్ సంఘాల నాయకులు బిసి ,ఎస్టీ సంఘాల నాయకులు మేధావులు దళిత బహుజన ఉద్యమకారులు కళాకారులు ,వివిధ సంఘాల మేధావులు కవులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దయ్యి రఘువీర్ నవయాన్ బుద్ధిష్ట్ సొసైటీ అధ్యక్షుడు, ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాయితి శంకర్, దూడ తిరుపతి మహారాజ్, విష్ణు ,టి.మహేష్,డి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.







# నాలుగేళ్ల తర్వాత ఓటీటీలోకి వస్తున్న థ్రిల్లర్ సినిమా

పుష్ప సినిమాతో తెలుగు వారికి బాగా దగ్గరైన నటుడు ఫహాద్ ఫాజిల్.. ఆయన విలన్‌గా నటించిన 'ఇరుల్' మలయాళ సినిమా ఇప్పుడు తెలుగులో విడుదల కానుంది. అపరాధి టైటిల్‌తో డైరెక్ట్‌గా ఓటీటీలోకి రానుంది. 2021లో విడుదలైన ఈ మిస్టరీ థ్రిల్లర్ చిత్రానికి నసీఫ్ యూసుఫ్ ఇజుద్దీన్ దర్శకత్వం వహించారు. ఫహాద్ ఫాసిల్‌తో పాటు సౌబిన్ షాహిర్, దర్శన రాజేంద్రన్ వంటి వారు ఇందులో నటించారు. ఈ చిత్రాన్ని ఆంటో జోసెఫ్ ఫిల్మ్ కంపెనీ, ప్లాన్ జె స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. ఇప్పటికే మలయాళ వర్షన్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అపరాధి పేరుతో డైరెక్ట్‌గా ఆహా తెలుగు ఓటీటీలో ఈ చిత్రం మే 8న విడుదల కానుంది. ఈ విషయాన్ని ఆ సంస్థ అధికారికంగా ప్రకటిస్తూ ఒక పోస్టర్‌ను విడుదల చేసింది. అపరాధి సినిమా మొత్తం ఒకే ఇంట్లో కేవలం మూడు పాత్రలతోనే చాలా సస్పెన్స్‌గా జరుగుతుంది. ప్రయోగాత్మకంగా తెరకెక్కిన ఈ చిత్రంలో ఫహాద్ ఫాజిల్ నెగెటివ్ షేడ్స్‌తో కూడిన క్యారెక్టర్‌లో కనిపించాడు. 2021లో కొవిడ్ కారణంగా ఈ చిత్రం డైరెక్ట్‌గా నెట్‌ఫ్లిక్స్‌లో మలయాళ వర్షన్ విడుదలైంది. అప్పట్లో చాలామంది సబ్‌టైటిల్స్‌తో ఈ మూవీని చూశారు. ఈ సినిమా రన్‌టైమ్ కేవలం 91 నిమిషాలే కావడం విశేషం. ఒక ప్రేమజంట జీవితంలోకి ఓ సీరియల్ కిల్లర్ ఎంటర్ అయితే ఎలా ఉంటుందో ఈ చిత్రం చెబుతుంది. కేవలం 30 రోజుల్లోనే ఈ మూవీ షూటింగ్‌ను పూర్తిచేసి ఓటీటీలో విడుదల చేశారు. ప్రేక్షకులను ప్రతి క్షణం సస్పెన్స్‌కు గురిచేసే ఈ చిత్రం సుమారు నాలుగేళ్ల తర్వాత తెలుగులో



# వారసుడిని సిద్ధం చేసిన మహేశ్


మహేశ్ బాబు తన ఇంట్లో నుంచి కొత్త హీరోని లాంచ్ చేసేందుకు సిద్ధమయ్యాడట. ఏంటి మహేశ్ కొడుకు గౌతమ్ ని అప్పుడే హీరోగా పరిచయం చేస్తున్నారా? ఇదంతా ఎప్పుడు జరిగింది? అని అనుకుంటున్నారా? ఇంతకీ సంగతి ఏంటంటే? సూపర్ స్టార్ కృష్ణ వారసుడిగా మహేశ్ బాబు హీరో అయ్యాడు. ఒక్కో సినిమా చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. అంతకు ముందు కృష్ణ పెద్ద కొడుకు, మహేశ్ కి అన్నయ్య అయిన రమేశ్ బాబు కూడా హీరోగా పలు చిత్రాలు చేశారు గానీ పెద్దగా నిలదొక్కుకోలేకపోయారు. తర్వాత వ్యాపారాలు చూసుకున్నారు. కొన్నేళ్ల క్రితం అనారోగ్య సమస్యలతో ఆయన చనిపోయారు. రమేశ్ బాబుకి జయకృష్ణ అని ఓ కొడుకు ఉన్నాడు. ఇప్పుడు ఆ అబ్బాయినే హీరోగా లాంచ్ చేసే ప్లాన్ లో మహేశ్ ఉన్నాడని తెలుస్తోంది. ఇందుకోసం 'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' సినిమాల ఫేమ్ దర్శకుడు అజయ్ భూపతిని తీసుకున్నారని సమాచారం. మహేశ్ బాబుని లాంచ్ చేసిన నిర్మాత అశ్వనీదత్.. జయకృష్ణని కూడా హీరోగా పరిచయం చేయబోతున్నారని ఇండస్ట్రీలో టాక్. ప్రస్తుతం అంతా ఫిక్స్ అయినప్పటికీ, త్వరలో ఈ విషయమై క్లారిటీ ఇస్తారు. ఇకపోతే మహేశ్.. రాజమౌళి సినిమా బిజీలో



# చిరు - అనిల్ రావిపూడి ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వెళ్ళేది అప్పుడేనా?

అగ్ర కథానాయకుడు చిరంజీవి కొత్త సినిమాను షురూ చేసిన విషయం తెలిసిందే. ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడితో తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు. మెగా157 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ఉగాది పండుగ రోజున పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ప్రారంభమైంది. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. చిరంజీవి ఈ చిత్రంలో తన నిజ పేరైన శంకర్ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్‌కి సంబంధించి తాజాగా ఒక అప్‌డేట్ వైరల్‌గా మారింది. ఈ సినిమా షూటింగ్‌ను మే 22 నుంచి ప్రారంభించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఆ చిత్రం పూర్తయిన వెంటనే అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో కొత్త సినిమా సెట్స్‌పైకి వెళ్లనున్నారు. అలాగే అనిల్ రావిపూడి ప్రస్తుతం ఈ సినిమా సెకండ్ హాఫ్ స్క్రిప్ట్‌ను వైజాగ్‌లో రాస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవి ద్విపాత్రాభినయం చేయనున్నట్లు తెలుస్తోంది. చిరంజీవి సరసన నయనతార, క్యాథరీన్ త్రెసా నటించనున్నారని సమాచారం. అలాగే, సీనియర్ నటుడు వెంకటేష్ ఈ సినిమాలో గెస్ట్ రోల్‌లో కనిపించనున్నారని తెలుస్తోంది. సంగీత దర్శకుడు భీమ్స్ సెసిరోలియో ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదల కానుంది.

# మెట్ గాలా అనగానే మొదటిసారి భయపడ్డాను



బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ మొట్టమొదటిసారిగా మెట్ గాలా 2025 వేడుకలో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ వేడుకలకు హాజరైన తొలి భారతీయ నటుడిగా రికార్డు సృష్టించారు. న్యూయార్క్‌లోని మెట్రోపాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్స్‌లో జరిగిన ఈ వేడుకలో తొలిసారి కనిపించి ప్రపంచం దృష్టిని ఆకర్షించారు కింగ్ ఖాన్ షారుక్. ఈ సందర్భంగా వేడుకలో తన అనుభవాలను పంచుకున్నారు. తాను ఈ వేడుకకు హాజరయ్యేముందు చాలా భయపడ్డానని షారుఖ్ తెలిపాడు. ప్రముఖ డిజైనర్ సబ్యసాచి తనను ఒప్పించడంతోనే తాను మెట్ గాలాకు వచ్చానని ఆయన చెప్పారు. షారుఖ్ మాట్లాడుతూ.. ఏదైన వేడుకకి వెళ్లాలంటే నాకు చాలా సిగ్గు. అందుకే ఎక్కువ రెడ్ కార్పెట్ ఈవెంట్‌లకు హాజరు కాలేదు. ఇది నాకు మొదటిసారి. నిజానికి నేను చాలా నర్వస్‌గా ఉన్నాను, ఇప్పుడే ఇక్కడి నుంచి పారిపోవాలని ఉందని అని అన్నారు. అయితే, తన పిల్లలైన ఆర్యన్, సుహానా, అబ్రామ్ ఈ వేడుక గురించి చాలా ఉత్సాహంగా ఉన్నారని షారుఖ్ తెలిపారు. "నా పిల్లలు మెట్ గురించి చాలా ఎగ్జైటెడ్‌గా ఉన్నారు. బహుశా వాళ్ల కోసమే నేను ఇక్కడకు వచ్చాను. సబ్యసాచి నన్ను రమ్మని అడిగినప్పుడు వాళ్లు 'వావ్!' అన్నారు. నన్ను పిలిచారని వాళ్లు ఆశ్చర్యపోయారో, లేక నేను బాగా కనిపిస్తానని అనుకున్నారో నాకు ఇంకా అర్థం కాలేదు" అని షారుఖ్ నవ్వుతూ చెప్పారు. సబ్యసాచి మాట్లాడుతూ.. షారుఖ్ ఖాన్ ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధ వ్యక్తుల్లో ఒకరని, ఆయనకు లెజెండరీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని అన్నారు. షారుఖ్‌ను బ్లాక్ డాండీగా చూపించడం తమ ఉద్దేశమని, ఆయనను ఆయనలాగే చూపించాలని తాము కోరుకున్నామని సబ్యసాచి తెలిపారు. షారుఖ్ ఖాన్ మెట్ గాలాలో ధరించిన దుస్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆయన ఒక పొడవైన బ్లాక్ కోటు, టస్మానియన్ సూపర్‌ఫైన్ ఉన్నితో తయారు చేయబడిన చొక్కా మరియు ప్యాంటు ధరించారు. దీనికి తోడుగా ఆయన మెడలో 'కె' అనే అక్షరం ఉన్న లాకెట్టు మరియు చేతిలో పులి తల ఆకారంలో ఉన్న కర్రను పట్టుకున్నారు. షారుఖ్ మొదటిసారి మెట్ గాలాకు హాజరు కావడంతో ఆయన అభిమానులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆయన లుక్ మరియు ఆయన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# రూ.160 కోట్ల క్లబ్‌లో మోహన్ లాల్ 'తుడరుమ్'.. ఒకేసారి రెండు బ్లాక్ బస్టర్‌లు

మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ నటించిన తాజా చిత్రం 'తుడరుమ్' బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తోంది. విడుదలైన మొదటిరోజు నుంచే హౌజ్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతున్న ఈ చిత్రం తాజాగా 11 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 160 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. కేవలం ఇండియాలోనే రూ. 75 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. ముఖ్యంగా మలయాళ భాషలో విడుదలైన వెర్షన్‌కు ప్రేక్షకుల నుంచి విశేషమైన స్పందన లభిస్తోంది. మార్చి 27న ఎంపురాన్ అంటూ వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న మోహన్ లాల్ ఈ సినిమా తర్వాత నెల రోజులు కూడా గ్యాప్ తీసుకోకుండానే తుడరుమ్‌ని విడుదల చేశాడు. ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫస్ట్ షో నుంచే పాజిటివ్ రావడంతో జనాలు థియేటర్లకి క్యూ కడుతున్నారు. దీంతో ఎల్2 ఎంపురాన్ తర్వాత తుడరుమ్ చిత్రం మోహన్‌లాల్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచిందని ప్రేక్షకులు చెబుతున్నారు. 'తుడరుమ్' చిత్రానికి థరుణ్ మూర్తి దర్శకత్వం వహించగా.. ఈ సినిమాలో మోహన్‌లాల్ సరసన శోభన నటించింది. ప్రకాష్ వర్మ, బిను పప్పు వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com